




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 319 | ది. 4-3-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 319 | Date : 4-3-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |


# ఉండవల్లిలో చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ

- చంద్రబాబుతో సమావేశం అనంతరం పవన్ ప్రకటన
- గ్రామాల అభివృద్ధికి నిధులు ఇస్తున్న సీఎంకు ధన్యవాదాలు తెలిపిన వైనం
- ఆర్థిక కష్టాల్లోనూ పంచాయతీలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని వెల్లడి





**అమరావతి,మార్చి 3 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తూ, పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. మంగళవారం నాడు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో జరిగిన ఈ భేటీలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూఎస్, అటవీ శాఖలకు సంబంధించిన కీలక అంశాలపై ఇరువురూ చర్చించారు. ప్రధానంగా జల్ జీవన్ మిషన్ పనుల పురోగతి, నిధుల వినియోగం, గ్రామీణ రోడ్ల నిర్మాణం వేగవంతం చేయడం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చ సాగింది. నియోజకవర్గాల వారీగా జరిగిన నిధుల కేటాయింపులపై కూడా సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లేందుకు సీఎం పలు విలువైన సూచనలు చేశారని పవన్ తెలిపారు. రాష్ట్రంలోని కొన్ని పంచాయతీల్లో ప్రయోగాత్మకంగా చేపట్టిన 'మేజిక్ డ్రెయిన్ల' పనితీరును పవన్ ఈ సందర్భంగా సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అన్ని పంచాయతీల్లో ఈ తరహా డ్రెయిన్లను నిర్మించడం ద్వారా పారిశుధ్య నిర్వహణను మరింత పకడ్బందీగా అమలు చేయవచ్చని వివరించారు. అలాగే, సాగునీటి పారుదల శాఖ పరిధిలోని డ్రైనేజీల్లో పూడికతీత పనులను వేసవిలోనే పూర్తి చేయాలని, దీనివల్ల పంటలు వేసే సమయానికి రైతులకు ఇబ్బందులు ఉండవని కోరారు. అటవీ శాఖ చేపట్టిన 'హనుమాన్ ప్రాజెక్ట్' వివరాలను కూడా పవన్ ముఖ్యమంత్రికి వివరించారు. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా సీఎం సూచనలను పాటిస్తూ ముందుకు సాగుతామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# మనుషులకీ – వన్య ప్రాణులకీ మధ్య సంఘర్షణ నివారణకు 'హనుమాన్'

- అటు వన్యప్రాణులు, ఇటు ప్రజల ప్రాణాలు, ఆస్తుల సంరక్షణ హనుమాన్ ఫౌండేషన్ ప్రధాన కర్తవ్యం
- అటవీ సరిహద్దు గ్రామాల ప్రజల రక్షణ, జీవనోపాధి కల్పనకు చర్యలు
- కట్టుదిట్టంగా వన్యప్రాణి సంరక్షణ చర్యలు
- విజయవంతంగా కుంకీ ఆపరేషన్స్
- హనుమాన్ ఫౌండేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్








**మంగళగిరి,మార్చి 3 (వార్తాప్రభ) :** 'వసుధైక కుటుంబం అనే ఉన్నతమైన సిద్ధాంతాన్ని బలంగా నమ్మే దేశం మనది. సమస్త జీవకోటి, వన్యప్రాణులు ఇందులో అంతర్భాగం. మానవ మనుగడకు ప్రకృతి సమతుల్యత, వన్యప్రాణుల సంరక్షణ అత్యంత ముఖ్యం. దీనిని దృష్టిలో పెట్టుకొనే అటవీ శాఖ ఆధ్వర్యంలో హనుమాన్ ప్రాజెక్ట్ (హీలింగ్ అండ్ నర్చ్యూరింగ్ యూనిట్స్ ఫర్ మానిటరింగ్, ఎయిడ్ అండ్ నర్సింగ్ ఆఫ్ వైల్డ్ లైఫ్) ముందుకు తీసుకొచ్చామ'ని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో వన్య ప్రాణుల వల్ల పంట, పశు సంపదకి నష్టంతోపాటు మావన భద్రతకు ముప్పు కలిగించే సంఘటనలు పెరుగుతున్నందున ఈ నూతన వ్యవస్థకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ పరేడ్ గ్రౌండ్ లో మంగళవారం ఉదయం హనుమాన్ పేరుతో 100 ప్రత్యేక ర్యాపిడ్ రెస్పాన్స్ అండ్ రెస్క్యూ వాహనాలను పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. వీటిలో వన్య ప్రాణుల సంరక్షణతోపాటు వాటికి అవసరమైన వైద్య సహాయాన్ని అందించేందుకు అంబులెన్స్, రెస్క్యూ వాహనాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఇంఛార్జ్ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "హనుమాన్ ప్రాజెక్ట్ మానవ–వన్యప్రాణి మధ్య ఉన్న సంఘర్షణను నివారించడం, తగ్గించడం కోసం రూపకల్పన చేసిన సమగ్ర సాంకేతిక, శాస్త్రీయ కార్యక్రమం. ఈ ప్రాజెక్టు ద్వారా అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలకు రక్షణ, వారి జీవనోపాధికి భద్రత కల్పించడం, వన్యప్రాణుల సంరక్షణ చర్యలు మరింత కట్టుదిట్టంగా ముందుకు తీసుకువెళ్లబోతున్నాం. వన్యప్రాణులను సంరక్షిస్తూనే పంటలు, పశువులు, ప్రజల ప్రాణాలు, ఆస్తుల సంరక్షణ చేపట్టేలా హనుమాన్ ప్రధాన కర్తవ్యం. ఏదైనా సంఘటన చోటు చేసుకున్నప్పుడు తక్షణ ప్రతిస్పందన, ఉపశమన చర్యలు, పరిహారం చెల్లింపు వ్యవస్థల్ని హనుమాన్ ఫౌండేషన్ నిర్వర్తిస్తుంది. పంచాయతీరాజ్, వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ, పోలీస్ శాఖలతో పాటు ఇతర శాఖలను సమన్వయం చేసుకుంటూ అటవీ శాఖ హనుమాన్ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్తుంది.

**గ్రామ స్థాయిలో 'వజ్ర' బృందాలను సిద్ధం చేస్తున్నాం ..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మోడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా తీసుకొచ్చిన ఈ హనుమాన్ ప్రాజెక్ట్ కోసం పూర్తి సాంకేతికతతో కూడిన 100 వాహనాలను ప్రారంభించాం. అందులో 93 ర్యాపిడ్ రెస్పాన్స్ అండ్ రెస్క్యూ వాహనాలు కాగా, మరో 7 వాహనాలు వన్యప్రాణుల సంరక్షణతో పాటు వాటికి అవసరమైన వైద్య సహాయాన్ని అందించేందుకు అవసరమైన అంబులెన్స్ లు ఉన్నాయి. వీటికి అనుసంధానంగా విశాఖపట్నం, రాజమహేంద్రవరం, తిరుపతి, బైర్లుటిల్లో నాలుగు వైల్డ్ లైఫ్ రెస్క్యూ అండ్ ట్రీట్మెంట్ సెంటర్లు, 19 ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు సిద్ధంగా ఉంచాం. ప్రతి వాహనంలో అటవీ రేంజ్ ఆఫీసర్, జంతు వైద్య సిబ్బంది, ట్రైబల్ హెల్పర్స్ (గిరిజన), పారా వెటరేనియన్స్ తో కూడిన పూర్తి స్థాయి వ్యవస్థ ఉంటుంది. గ్రామ స్థాయిలో వన్య జీవి రక్షక్ (వజ్ర)లను అటవీ శాఖ ఆధ్వర్యంలో తయారు చేస్తున్నాం. వీరికి రెస్క్యూ కిట్లు అందిస్తున్నాం. గ్రామ స్థాయిలో పాములు, ఇతర జంతువుల నుంచి ఎదురయ్యే సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించే విధంగా వారికి శిక్షణ ఇచ్చాం.

**పరిహారాన్ని రూ.10 లక్షలకు పెంచాం..** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మానవ–వన్యప్రాణి సంఘర్షణలో జరిగిన నష్టానికి ఎప్పటికప్పుడు పరిహారం కూడా చెల్లించేస్తున్నాం. 2025–2026 ఆర్థిక సంవత్సరంలో ఈ తరహా కేసులు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,107 వరకు నమోదు కాగా పరిహారం కింద దాదాపు రూ. 4 కోట్లు చెల్లించాం. ఇది బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అందించిన భరోసా. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వన్యప్రాణుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి ఇచ్చే ఎక్స్ గ్రేషియా, నష్టపోయిన పంటలకు ఇచ్చే నష్టపరిహారం మొత్తాన్ని గణనీయంగా పెంచాం. జంతువుల దాడిలో మనిషి చనిపోతే ఇచ్చే పరిహారాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. గాయపడిన వారికి ఇచ్చే పరిహారం రూ.2 లక్షలు చేశాం. పశువులు చనిపోతే మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం చెల్లిస్తున్నాం. చిత్తూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఏనుగుల సమస్య తీవ్రంగా ఉంది. ఈ సమస్య పరిష్కారానికి కర్ణాటక ప్రభుత్వ సహకారంతో నాలుగు కుంకీ ఏనుగులను తీసుకువచ్చి ఇప్పటి వరకు 8 ఆపరేషన్స్ విజయవంతంగా పూర్తి చేసి ఏనుగుల బారి నుంచి ప్రజలకు, పంటలకు రక్షణ కల్పించాం.

**ఏఐ సహాయంతో వన్యప్రాణుల కదలికలు ..** వన్యప్రాణుల కదలికలను పర్యవేక్షించడానికి ఏఐ టెక్నాలజీని ఉపయోగిస్తున్నాం. దీనిని పైలెట్ ప్రాజెక్ట్ గా ప్రారంభించాం. అటవీ సరిహద్దు ప్రాంతాల్లో జంతువుల వచ్చే ముందు ముందస్తు హెచ్చరికలు ఇచ్చే విధంగా వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నాం. వన్యప్రాణుల వల్ల మానవ భద్రతకు ముప్పు కలగకుండా వశుధైక కుటుంబంలా కలిసి బతికే లక్ష్యంతో హనుమాన్ ప్రాజెక్ట్ ను తీసుకొచ్చాం. ఈ ప్రాజెక్ట్ కోసం అటవీశాఖ అధికారులు, ఫ్రంట్ లైన్ సిబ్బంది ఎంతో అంకితభావంతో కష్టపడి పని చేశారు. వారందరి సేవలను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

# కూటమి సర్కారులో కోవర్టులు.. బాబు ఆరా!



**విజయవాడ,మార్చి 3 (వార్తాప్రభ) :** ఏపీలోని కూటమి ప్రభుత్వంలో వైసీపీ కోవర్టులు ఉన్నారా..? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. అయితే.. రాజకీయంగా కాదు.. అధికారికంగా.. పలువురు ఉన్నతాధికారులు వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. తాజాగా మరోసారి వీరి వ్యవహారం చర్చకు రావడం.. ఈ విషయం మీడియాలో పెద్ద ఎత్తున రావడంతో సీఎం చంద్రబాబు అలెర్టయ్యారు. సదరు అధికారులపై ఆరా తీశారు. ఏం జరిగింది? అనే విషయాలను చంద్రబాబు తెలుసుకుంటున్నారు.

**అసలు విషయం ఇదీ..** వైసీపీ హయాంలో పేదలకు ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు జగనన్న ఇళ్ల కాలనీల పేరుతో పథకాన్ని తీసుకు వచ్చారు. దీనిని మూడు ఫేజ్‌లలో అమలు చేశారు. డబ్బులు లేక, ఇళ్లు కట్టుకోలేని వారికి ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించింది. దీంతో అధికారులు.. అప్పటి వైసీపీ ఎమ్మెల్యేలు, కొందరు మంత్రులు కుమ్మక్కయి.. అవసరానికి మించి ఇనుము, సిమెంటు, ఇతర నిర్మాణ సామగ్రిని వేల కోట్ల రూపాయల మేరకు కొనుగోలు చేశారు. వారు ఈ వస్తువులు కొనుగోలు చేసే నాటికి ఇంటి స్థలాల కేటాయింపే జరగలేదు. అయినా కూడా.. కమీషన్లు, ముడుపుల కోసం.. సదరు కంపెనీలకు భారీ మొత్తంలో ఆర్డర్లు ఇచ్చారు. దీంతో ఆయా సరుకు మొత్తం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ కు జిల్లాల్లో ఉన్న గోడౌనులకు చేరిపోయింది. కానీ, ఎంతకీ.. పనులు చేపట్టకపోవడంతో ఇనుము తుప్పుపట్టింది. వేల బస్తాల సిమెంటు రాళ్లుగా మారిపోయింది. దీనిపై కూటమి ఎమ్మెల్యేల నుంచి ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం విజిలెన్స్‌ను నియమించి.. విచారణ చేయించింది. ఈ క్రమంలో జరిగిన తతంగాన్ని విజిలెన్సు నివేదిక రూపంలో ఇచ్చింది. ఈ క్రమంలో సదరు అక్రమాలపై చర్యలు తీసుకోవాలని సూచిస్తూ.. సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## ప్రకటన

**మహారాజశ్రీ విజయవాడ 1వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో**

E.P.No : 25/2024 in O.S.No : 167/2023

Between:

అయినంపూడి బాలకృష్ణ ------డి.హెచ్.ఆర్

మరియు

సగ్గుర్తి కోటేశ్వరరావు --------జె.డి.ఆర్.

పై నెంబర్ ఇ.పిలో యిస్తిహారు జారీ కాబడి జప్తు కాయమైన జె.డి.ఆర్ తాలుకు ఆస్తిని వేలం వేయుటకు శ్రీ కోర్ట వారు ఉత్వర్వులు జారీ జేసి ఉన్నారు. కావున వేలంపాటలో పాల్గొనదలచిన వారు ది.2-4-2025న ఉదయం గం॥ 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై బహిరంగ వేలంలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. మరిన్ని వివరాలకు డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్స్ వారిని గాని లేదా శ్రీ కోర్టు వారి నాజరు గారిని గాని సంప్రదిచగలరు.

**షెడ్యూలు:–** యన్.టి.ఆర్ జిల్లా, శ్రీ ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, ఇబ్రహీంపట్నం మండలం, దాములూరు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన దాములూరు గ్రామ రీ.సర్వే.నెం.86-2ఎ దాఖలా య.0-38 సెంట్లు భూమిన్నీ, రీ.సర్వే.నెం.86-2సి దాఖలా య.0-53 సెంట్లు భూమిన్నీ వెరశి భూమిపై ఏక ఖండముగాయున్న య.0-91 సెంట్లు స్తిరాస్తి శేరీ మెరక భూమికి హద్దులు.

**తూర్పు :** సగ్గుర్తి వెంకటసుబ్బారావు గారి భూమి
**దక్షిణం :** చెరుకుమల్లి సీతారామయ్య గారి భూమి
**పడమర :** డొంక
**ఉత్తరం :** సగ్గుర్తి గజేంద్రమ్మగారి భూమి

డి.హెచ్.ఆర్ విలువ – 25,00,000/–
అమీనా విలువ – 26,00,000/–
మార్కెట్ విలువ – 13,00,000/–

**వేలం తేది : 2-4-2026**
**ఫరదర్ హియరింగ్ : 09-4-2026**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

ఇట్లు : **చల్లా మహేష్ బాబు, ఇల్లూరి విజయ్ వర్మ**
డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్స్,
గుంటూరు, సెల్ నెం : 7013780771

## NOTICE

**IN THE COURT OF THE VII ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT VIJAYAWADA**
O.S.NO.204/2025

Between:
Nanduri Seetha Mahalakshmi ----------Plaintiff
And
Patibanda Venkata Subrahmanya chandrasekhar sarma
And others ----------Defendants

To

**3rd Defendant:** Vankayalapati Bhanulatha, D/o. late Venkata Apparao, aged about 44 years, First Floor, D.no.27-12-27, Ali Baig Street, Governorpet, Vijayawada, Mob No:9642642767

**4th Defendant:** Kondepudi Bhuvana Kalyani, D/o. late Venkata Apparao, aged about 42 years, First Floor, D.no.27-12-27, Ali Baig Street, Governorpet, Vijayawada, Mob No:9345287471

The above named Plaintiff filed the above Suit against the Defendants for "for the suit relief and other relief or reliefs and the said Suit was posted to 09-03-2026 for your appearance. You have to attend at 10.30 AM on that day before the above said Hon'ble Court in person or through advocate, failing which the above petition will be decided setting you exparte.

(By Order of the Court)

**CH.AJAY KUMAR,** Advocate
Jadagamvari Street, Suryaraopet, Vijayawada-2.
Ph: 2432345; 9848128444

Vijayawada
Dt.03.03.2026

# శరవేగంగా భోగాపురం, విజయవాడ విమానాశ్రయాలు : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

- నిర్మాణ పనులపై మరోసారి సమీక్ష నిర్వహించిన రామ్మోహన్ నాయుడు.
- విజయవాడ విమానాశ్రయ టెర్మినల్, భోగాపురం విమానాశ్రయాల నిర్మాణ పురోగతిని కేంద్ర మంత్రికి వివరించిన నిర్మాణ సంస్థలు.
- విజయవాడ, భోగాపురం నుండి నడపబోయే సర్వీసుల గురించి ప్రత్యేక ప్రస్తావన.
- కీలక సూచనలు చేసిన కేంద్ర మంత్రి.




**విజయవాడ, మార్చి 3 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ లో నిర్మితమవుతున్న విజయవాడ విమానాశ్రయ టెర్మినల్, భోగాపురం గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల నిర్మాణ పనులపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఢిల్లీలోని తన కార్యాలయంలో మంగళవారం నాడు సమీక్ష నిర్వహించారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏ.ఏ.I), బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ (బీసీఏఎస్), డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) అధికారులు మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో పాటు, ఈ రెండు ముఖ్య ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్న సంస్థ ప్రతినిధులతో సమీక్షించారు. రెండింటి నిర్మాణ పురోగతిని ఈ సందర్భంగా నిర్మాణం చేపడుతున్న సంస్థల ప్రతినిధులు రామ్మోహన్ నాయుడుకు వివరించారు. భోగాపురం ఇప్పటికే 97 శాతం నిర్మాణ పనులు పూర్తి కాగా.. రోడ్డు కనెక్టివిటీ, ఇతర వసతుల నిర్మాణాలకు సంబంధించి పనులు మాత్రమే పూర్తి కావలిసి ఉన్నట్టు కేంద్ర మంత్రికి వివరించారు. అదేవిధంగా విజయవాడ నూతన టెర్మినల్ పనులను కొత్త కాంట్రాక్టర్ కు బదలాయిస్తూ.. ఆ సంస్థ ప్రతినిధులతో నిర్మాణ దశకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు. గతంలో అనేక దఫాలుగా భోగాపురం, విజయవాడ టెర్మినల్ నిర్మాణ ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన రామ్మోహన్ నాయుడు.. ఈ సమీక్ష సందర్భంగా కీలక అంశాలను ప్రస్తావిస్తూ.. అధికారుల నుండి వివరణ తీసుకున్నారు. ఎయిర్ లైన్ భాగస్వామ్యులు కూడా ఈ చర్చల్లో పాల్గొన్నారు. భవిష్యత్ లో విస్తరించబోతున్న సర్వీసు వివరాలను సైతం చర్చల్లో ప్రస్తావనకు వచ్చాయి.

# తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్

- భవిష్యత్తు విద్యుత్ అవసరాలకు సిద్ధంగా ఉన్నాం
- తెలంగాణ విద్యుత్ సంస్థలకు డిప్యూటీ సీఎం
- భట్టి విక్రమార్క అభినందనలు



**హైదరాబాద్,మార్చి 3 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రం మరోసారి తన అప్రతిహత ప్రగతిని చాటుకుంది , రాష్ట్ర విద్యుత్ సంస్థలు మంగళవారం ఉదయం 11:01 గంటలకు నమోదైన 18,139 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్‌ను ఎటువంటి అంతరాయం లేకుండా సమర్థవంతంగా నిర్వహించాయి, ఇది రాష్ట్ర చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక గరిష్ట డిమాండ్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు . రాష్ట్ర విద్యుత్ సంస్థ చరిత్రలోనే గరిష్ట డిమాండ్ ను ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తిచేసి నాణ్యతతో కూడిన విద్యుత్ సరఫరా చేసిన విద్యుత్తు రంగంలోని ఉన్నతాధికారులు, యావత్ సిబ్బందికి డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. "ఈ మైలురాయి తెలంగాణ ఆర్థిక వృద్ధి, కార్యనిర్వహణ సామర్థ్యం, మరియు అద్భుత సమన్వయానికి నిదర్శనం అని ప్రకటనలో పేర్కొన్నారు. భౌగోళికంగా చిన్న రాష్ట్రం అయినప్పటికీ, పెద్ద రాష్ట్రాల గరిష్ట లోడ్లను సమానంగా లేదా అధిగమించే స్థాయికి చేరుకున్నాం అని హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రగతి పారిశ్రామిక, వ్యవసాయ, పట్టణాభివృద్ధిలో మన వేగాన్ని స్పష్టం చేస్తోంది అన్నారు.


ఐషర్ 380 ట్రాక్టర్ - సింప్సన్ ఇంజన్ తో అధిక డీజిల్ పొదుపు
పవర్ ఫుల్ గేర్ బాక్స్ - డిఫరెన్షియల్ తో నాన్ స్టాప్ పెర్ఫార్మన్స్
ఆయిల్ ఇమ్మర్స్డ్ బ్రేక్ సిస్టం తో ట్రాక్టర్ నిరంతరం కంట్రోల్
అధునాతన హైడ్రో మేటిక్ టెక్నాలజీతో పవర్ ఫుల్ హైడ్రాలిక్ సిస్టం
ఐషర్ ట్రాక్టర్ తో అధిక లాభాలకు మార్గం సుగమం




శ్రీ లక్ష్మి మోటార్స్ - ఒంగోలు 9704241359

# నాగోల్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.
గెస్ట్ లుగా పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంటు టిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మరియు ఎమ్మెల్యే సతీమణి కమలారెడ్డి.



**ఎల్బీనగర్/వార్తప్రభ (ఫిబ్రవరి 3):**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. జయచంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ మరియు నుకాల పద్మారెడ్డి ఆధ్వర్యంలో నాగోల్ డివిజన్ పీ.ఎం.ఆర్. గార్డెన్స్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రగతిశీల మహిళా సమ్మేళనంలో ఆయన సతీమణి కమల సుధీర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ భారస అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళల స్వావలంబన, సాధికారతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో సమానంగా రాణిస్తున్నారని, ప్రతి రోజు మహిళలదేనని అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ విభాగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు, కమిటీ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెంకులోనిగుట్టలో స్వామివారిని దర్శించుకున్న ఈటల రాజేందర్, నవజీవన్ రెడ్డి.



**ఎల్బీనగర్/వార్తప్రభ (మార్చి 3):** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తో కలిసి హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి రాంపల్లి దాయర గ్రామంలోని హేమాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంను దర్శించుకున్నారు. వారు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం నిర్వాహకులు ఎంపీ ఈటల, రాజు కార్పొరేటర్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## సరూర్నగర్ లో గొలుసు దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్.



**ఎల్బీనగర్/ వార్తప్రభ ( మార్చి 3):**సరూర్ నగర్ వి.ఎం హోమ్ సమీపంలో బంగారు గొలుసు లాక్కొని పరారైన నిందితుడు జాజిమొగ్గల సురేష్ (28)ను పోలీసులు అరెస్టు చేశారు. మార్చి 2న సాయంత్రం ఓ వ్యక్తిని బెదిరించి గొలుసు గుంజుకున్న కేసులో క్రైమ్ నంబర్ 203/2026గా నమోదు చేసి, 3న ఉదయం అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి బంగారు గొలుసును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు కోర్టులో హాజరుపరిచినట్లు సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ సిఐ వి.సైదిరెడ్డి మరియు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సి.హెచ్. శేఖర్ తెలిపారు. కేసును త్వరితగతిన ఛేదించిన డిటెక్టివ్ ఎస్ఐ శ్రవణ్ కుమార్ మరియు క్రైమ్ సిబ్బందిని అధికారులు అభినందించారు.

## కాంగ్రెస్ నాయకులు పల్లపు సురేంద్ర నేతృత్వంలో కాంగ్రెస్ లోకి భారీ చేరికలు





**శేరిలింగంపల్లి,మార్చి 3 (వార్తా ప్రభ):**నల్లగండ్ల డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీగా చేరికలు జరిగాయి. బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలకు చెందిన యువతతో పాటు పలువురు ముఖ్య నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. సీనియర్ నాయకులు పల్లపు సురేందర్,రాజు నాయక్ ఆధ్వర్యంలో నల్లగండ్ల, గోపనపల్లి తండా ప్రాంతాల వారు పార్టీ కండువా ధరించారు. ఈ సందర్భంగా పల్లపు సురేందర్ మాట్లాడుతూ నల్లగండ్ల డివిజన్ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీలోచేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకేష్,టిల్లు, శ్రీనివాస్,శ్రీకాంత్,ప్రేమ్, నరేష్, సురేష్,మదన్ నాయక్,రవి నాయక్,సర్దార్,శ్రీనివాస్ నాయక్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ 'మెరుపు' దాడి

● రూ.15 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన వీఆర్వో జి. గణేష్ ● ఇప్పటికే రూ. 5,000 వసూలు.. మిగతా మొత్తం తీసుకుంటుండగా వల పన్నిన అధికారులు. ● అవినీతి చేపల గుండెల్లో వణుకు.. తహసీల్దార్ కార్యాలయంలో కలకలం!



**కుత్బుల్లాపూర్, మార్చి 3, (వార్తాప్రభ)** :కుత్బుల్లాపూర్ రెవెన్యూ విభాగంలో అవినీతి అక్రమాలు మరోసారి బట్టబయలయ్యాయి. పేద ప్రజల పనుల కోసం చేయి చాచిన ఒక వీఆర్వో ఏసీబీ అధికారుల ఉచ్చులో చిక్కుకున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న వీఆర్వో జి. గణేష్ లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడటం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. ఒక బాధితుడి పని పూర్తి చేయడానికి వీఆర్వో గణేష్ రూ. 20,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా ఇప్పటికే రూ. 5,000 ముందస్తుగా వసూలు చేశారు. మిగిలిన రూ. 15,000 నగదును మంగళవారం స్వీకరిస్తుండగా, ముందస్తు సమాచారంతో నిఘా పెట్టిన ఏసీబీ అధికారులు ఆయన్ని పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని, కార్యాలయంలో సోదాలు నిర్వహించారు.

**అవినీతిపై ఏసీబీ ఉక్కుపాదం!** తహసీల్దార్ కార్యాలయంలోనే ఈ అరెస్ట్ జరగడంతో మిగిలిన సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. లంచం అడిగితే ఎవరూ భయపడవద్దని, వెంటనే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా 9440446106 అనే వాట్సాప్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.

# విజ్ఞాన జ్యోతిలో వెలుగుచూసిన దారుణం

● విద్యార్థినిపై అఘాయిత్యం ప్రిన్సిపాల్, హెచ్ఓడీపై కేసు నమోదు ● తోటి విద్యార్థులపైనే లైంగిక దాడి ఆరోపణలు - ఇద్దరు నిందితుల అరెస్ట్. ● ఘటనను తొక్కిపెట్టే ప్రయత్నం చేసిన యాజమాన్యంపై పోలీసుల ఉక్కుపాదం. ● భద్రతపై విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళన - దర్యాప్తు వేగవంతం.



**బాచుపల్లి, మార్చి 3, (వార్తాప్రభ)** : ప్రముఖ విద్యా సంస్థ బాచుపల్లిలోని విఎన్ ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం ఒక దారుణ సంఘటనకు వేదికైంది. తోటి విద్యార్థినిపై ఇద్దరు యువకులు లైంగిక దాడికి పాల్పడటం నియోజకవర్గంలో పెను సంచలనంగా మారింది. బాధితురాలి ఫిర్యాదుతో కదిలిన బాచుపల్లి పోలీసులు నిందితులను కటకటాల వెనక్కి నెట్టడమే కాకుండా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన కాలేజీ ఉన్నతాధికారులపై కూడా కేసులు నమోదు చేశారు.

**కసాయిగా మారిన తోటి విద్యార్థులు** పోలీసుల వివరాల ప్రకారం.. అదే కళాశాలకు చెందిన ఆశిష్, ప్రవీణ్ అనే విద్యార్థులు ఒక యువతిని మభ్యపెట్టి, లోబర్చుకుని ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారు. బాధితురాలిపై పలుమార్లు దాడి జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి.



బాధితురాలు ధైర్యంగా పోలీసులను ఆశ్రయించడంతో, నిందితులిద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

**యాజమాన్యం నిర్లక్ష్యంపై పోలీసుల చర్యలు** ఈ కేసులో మరో సంచలన విషయం ఏమిటంటే.. ఘటన గురించి తెలిసినప్పటికీ తగిన చర్యలు తీసుకోకపోవడం, బాధితురాలి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా దాచిపెట్టడంపై పోలీసులు సీరియస్ అయ్యారు. నిర్లక్ష్యం వహించినందుకు గానూ కాలేజీ ప్రిన్సిపాల్ డా. చెన్నకేశవరావు, సివిల్ విభాగాధిపతి డా. రాంజీ లపై పోలీసులు కేసు నమోదు చేశారు. విద్యాసంస్థల్లో విద్యార్థినుల భద్రతను గాలికి వదిలేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఐక్యత, సాంస్కృతిక విలువలను కాపాడేందుకే పండగలు



**శేరిలింగంపల్లి,మార్చి 3 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ గ్రామంలో సోమవారం కామదహన వేడుకలు భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించబడ్డాయి. హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని సంప్రదాయబద్ధంగా కామదహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కామదహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అగ్నికి ఆహుతులు సమర్పిస్తూ చెడుపై మంచికి విజయం సాధించాలనే సంకల్పంతో ప్రార్థనలు చేశారు. వేడుకల సందర్భంగా మహిళలు,యువకులు,చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడంతో కాలనీ మొత్తం పండుగ వాతావరణం నెలకొంది. భక్తి గీతాలు, మంగళహారతులతో కార్యక్రమం ఆధ్యాత్మికంగా సాగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో ఐక్యత,సాంస్కృతిక విలువలను కాపాడేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమం అనంతరం ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ గ్రామ పెద్దలు,మియాపూర్ యూత్ అసోసియేషన్ సభ్యులు, పరసర ప్రాంత కాలనీవాసులు,మహిళలు,పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆస్పత్రిలో చోరీ కేసు ను ఛేదించిన పోలీసులు



**శేరిలింగంపల్లి,మార్చి 3 (వార్తాప్రభ):**మదీనగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చోటుచేసుకున్న చోరీ కేసును మియాపూర్ పోలీసులు వేగంగా ఛేదించారు. రోగుల సహాయకుల అజాగ్రత్తను ఆసరాగా చేసుకుని వరుస దొంగతనాలకు పాల్పడుతున్న మహిళను అరెస్ట్ చేసి, 7 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు. మియాపూర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం... చందానగర్ శివాజీ నగర్‌కు చెందిన జె. దుర్గ (45) అదే ఆసుపత్రిలో హౌస్ కీపింగ్ సిబ్బందిగా పనిచేస్తోంది. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఆమె ఈ నేరాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. గత ఫిబ్రవరి 25న చందానగర్ అపర్ణ హిల్ పార్క్‌కు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ తన భార్య చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరారు. ఆమె ఎస్ఐసీయూలో ఉండగా, రాత్రి 8:51 నుంచి 8:56 గంటల మధ్య నిందితురాలు గదిలోకి ప్రవేశించి బ్యాగులో ఉన్న 3 తులాల బంగారు గొలుసు, 3 తులాల గాజులు, ఒక తులం చెవి రింగులు, 3 తులాల వెండి వస్తువులను అపహరించింది. మరుసటి రోజు బాధితుడు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. డీఐ రమేష్ నాయుడు నేతృత్వంలో పోలీసులు ఆసుపత్రి సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా, నిందితురాలు అనుమానాస్పదంగా గదిలోకి వెళ్లడం, విధి ముగిసిన తర్వాత తన సంచిని తనిఖీ చేయించకుండా వెళ్లిపోవడం రికార్డ్ అయింది. సాంకేతిక ఆధారాల ఆధారంగా ఆమెను నివాసంలో అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించింది. నిందితురాలి వద్ద నుంచి సుమారు 7 తులాల బంగారు ఆభరణాలు, 2.5 తులాల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. ఆసుపత్రులకు విలువైన ఆభరణాలు, భారీ నగదు తీసుకురాకూడదని, యాజమాన్యాలు సిబ్బందిపై నిఘా పెంచాలని, సీసీటీవీలు సక్రమంగా పనిచేసేలా చూడాలని పోలీసులు సూచించారు.

# ధర్మం పట్ల భక్తుల్లో విశ్వాసం కల్పించడమే గిరిప్రదక్షిణ లక్ష్యం

చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరామ్ మహారాజ్
38 వ గిరిప్రదక్షిణకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**జగిత్యాల,మార్చి 03 (వార్తాప్రభ** :హిందువులందరిని ఒక్కటి చేయడం, ధర్మం పట్ల విశ్వాసం కల్పించడమే కొండగట్టు గిరిప్రదక్షిణ లక్ష్యమని చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరామ్ మహారాజ్ అన్నారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేటలో కొలువై ఉన్న కొండగట్టు ఆంజనేయస్వామి గిరిప్రదక్షిణ చేస్తే శని పీడలు తొలగడమే కాకుండా, పాపం పోయి...పుణ్యం వస్తుందని అందులో భక్తులు సందేహ పడాల్సిన అవసరం లేదన్నారు. పౌర్ణమి సందర్బంగా మంగళవారం కొండగట్టు 38వ గిరి ప్రదక్షిణ వేలాది మంది భక్తులు తరలిరాగ సురేష్ ఆత్మరామ్ హనుమాన్ విగ్రహం వద్ద ఉదయం పూట పూజ కార్యక్రమాలు నిర్వహించి సుమారు 2 గంటల పాటు భక్తులతో కలిసి జై శ్రీరామ్ నామస్మరణ చేస్తూ గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా సురేష్ ఆత్మరామ్ మహారాజ్ అభిభాషణ చేస్తూ...ప్రతి ప్రాణిలో ఆంజనేయస్వామి ఉంటాడని చెప్పారు. గిరిప్రదక్షిణ చేయడం వల్ల భక్తులుశ్రీసీతారామ,లక్ష్మణసహిత హనుమంతుని పరిపూర్ణనుగ్రహం పొందుతారన్నారు. హిందువులను ఒక సామజిక వర్గం అతి భయంకరంగా చూస్తూశీదని మనమందరం ధర్మ మార్గంలో నడుస్తూ ఐక్యతను చాటలని పిలుపునిచ్చారు. దేవాలయాలన్నీ దేశ, ధర్మ రక్షణాలాయలుగా తయారుచేయాలన్నారు. గ్రహణం ఉందని ఉదయం 6 గంటలకే గిరి ప్రధక్షణ ఉంటుందని పిలుపునిస్తే సుమారు పదివేల మంది భక్తులు హనుమాన్ జెండాలు చేతబూని హనుమాన్ సంకీర్తనలు చేస్తూ భక్తి శ్రద్ధలతో గిరిప్రధక్షణలో పాల్గొనడం శుభపరిణామమని సురేష్ మహారాజ్ అన్నారు. అరుణాచల గిరిప్రధక్షణల అనిపిస్తుందని, భవిష్యత్తులో కొండగట్టుకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని తెలిపారు. గిరిప్రదక్షిణ చేసినవారికి భూప్రదక్షణ చేసిన పుణ్యము లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బతికేపల్లి మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి,జగిత్యాల నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ,కరీంనగర్ కార్పొరేటర్ బండ రమణారెడ్డి జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి,బతికేపల్లి సర్పంచ్ ముంజ మహేశ్వరి మధుకర్,ముత్యంపేట మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,వేముల కేశవ రెడ్డి,దొనకంటి రాజేశ్వర్ రావు, శేఖర్, కస్తూరి దివ్య, శైలజ, లక్ష్మి, శ్రీలత,సంకిటి రవీందర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మాలారెడ్డి,పూరెళ్ల బాబు,సర్పంచులు, నాయకులు,మహిళలు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ
హైదరాబాద్

## స్టాఫ్ నర్స్ మేఘావత్ సోనీ బాయి ఆత్మ హత్య..!



**శేరిలింగంపల్లి,మార్చి 3 (వార్తాప్రభ):**మియాపూర్ మక్తలో యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. మెదక్ జిల్లా నారాయణఖేడ్ గ్రామానికి చెందిన మేఘవత్ సోని బాయి (20) మియాపూర్ మక్తలోని ఫస్ట్ హెల్త్ ల్యాబ్స్‌లో స్టాఫ్ నర్సుగా పనిచేస్తూ,రెడ్డి ఎంక్లేవ్‌లోని పీజీ హాస్టల్‌లో నివసిస్తోంది. గత ఏడాది నుంచి అక్కడే విధులు నిర్వర్తిస్తున్నట్లు సమాచారం. సోమవారం విధులకు వెళ్లకుండా హాస్టల్ గదిలోనే ఉన్న సోని, సాయంత్రం వరకు బయటకు రాకపోవడంతో అనుమానం వ్యక్తమైంది. రాత్రి సుమారు 10 గంటల సమయంలో సహచరులు గదికి చేరుకోగా తలుపులు లోపల నుంచి గడియపెట్టబడి ఉన్నాయి. పలుమార్లు పిలిచినా స్పందన లేకపోవడంతో హాస్టల్ యాజమాన్యం సహాయంతో కిటికీ ద్వారా చూడగా,ఆమె పైకప్పు ఉక్కుకు చున్నీతో ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించింది. వెంటనే తలుపులు బద్దలుకొట్టి లోపలికి వెళ్లి కిందికి దించి మియాపూర్ పోలీసులకు సమాచారం అందించారు. ఆమెను సమీప ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గత కొంతకాలంగా తన స్వగ్రామానికి చెందిన యువకుడితో ప్రేమ వ్యవహారం కొనసాగుతున్నట్లు,ఇటీవల వారి మధ్య తలెత్తిన విభేదాల కారణంగా మనస్తాపానికి గురై ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


## అల్లు శిరీష్ వెడ్డింగ్ రిసెప్షన్‌లో కొలన్ హన్మంత్ రెడ్డి: నూతన వధూవరులకు శుభాకాంక్షలు!

సినీ దిగ్గజాల సమక్షంలో సందడి చేసిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి.
మెగా కుటుంబంతో ఆత్మీయ పలకరింపు.. అల్లు అర్జున్ సోదరుడికి ఆశీస్సులు.



**హైదరాబాద్, మార్చి 3, (వార్తాప్రభ) :** టాలీవుడ్ ప్రముఖ నటుడు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తమ్ముడు అల్లు శిరీష్ ప్రీ-వెడ్డింగ్ రిసెప్షన్ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు రాజకీయ, సినీ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ క్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ వేడుకలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రిసెప్షన్ వేడుకలో కొలన్ హన్మంత్ రెడ్డి నూతన వధూవరులను కలిసి, వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అల్లు అరవింద్ కుటుంబ సభ్యులతో ఆయన కాసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. నియోజకవర్గ అభివృద్ధి పనుల్లో బిజీగా ఉంటూనే, ఇలాంటి సామాజిక వేడుకల్లో పాల్గొంటూ సినీ ప్రముఖులతో సత్సంబంధాలను కొనసాగించడం గమనార్హం

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాతృమూర్తికి నివాళులర్పించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి.



**ఎల్బీనగర్/వార్తప్రభ(మార్చి 3):**కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారి మాతృమూర్తి గుర్కా మంగమ్మ అనారోగ్య కారణాలతో కన్నుమూశారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి హుటాహుటిన కడ్తాల మండలం చెల్లంపల్లి గ్రామానికి చేరుకుని ఆమె మృతదేహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాతృమూర్తికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ.




**ఎల్బీనగర్)వార్తప్రభ(మార్చి 3):**కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ మాతృమూర్తి గుర్క మంగమ్మ మరణించిన విషయం తెలిసి, మాజీ ఎమ్మెల్సీ మరియు రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు యెగ్గె మల్లేశం కురుమ వారి స్వగ్రామమైన చలంపల్లికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ ని పరామర్శించి ఓదార్చారు. గుర్క మంగమ్మ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

# ఎడిటోరియల్

## తమిళ రాజకీయాల్లో జగన్.. ఆ సాహసం చేయగలరా?

త్వరలో ఎన్నికలు జరగనున్న తమిళనాడులో ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వ్యవహారశైలి హాట్ టాపిక్ అవుతోంది. గత నెలలో చెన్నైలో జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి హాజరైన మాజీ సీఎం జగన్ దక్షిణాది రాజకీయ వర్గాలను ఆకర్షించారు. తమిళనాడుకు చెందిన దిగ్గజ నాయకులు, సెలబ్రెటీలతో జగన్ ఆ సందర్భంలో కలిసిన ఫొటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి. అదేసమయంలో తమిళనాడు సీఎం స్టాలిన్ తో జగన్ కు ఉన్న సంబంధాలపై విస్తృత చర్చ జరిగింది. తమిళనాడు ఎన్నికల నేపథ్యంలో జగన్ రెడ్డి సామాజికవర్గాన్ని ఆకర్షించేందుకు స్టాలిన్ ప్రయత్నాలు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఇదే సమయంలో స్టాలిన్ పుట్టిన రోజు వేడుకలకు వైసీపీ మాజీ మంత్రి రోజా హాజరుకావడం పలు ఊహాగానాలకు తెరలేపిందని అంటున్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పుట్టినరోజు వేడుకలు ఈ నెల 1న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ మహిళా నేత ఆర్ కే రోజా హాజరుకావడం తెలుగు రాష్ట్రాల రాజకీయాలను ఆకర్షించింది. ముఖ్యంగా ఏపీలో ఈ అంశంపై హాట్ డిబేట్ జరుగుతోంది. సినీ నటిగా రోజాకు తమిళనాడులో పెద్ద సంఖ్యలో అభిమానులు ఉన్నారు. అంతేకాకుండా ఆమె మెట్టినిల్లు తమిళనాడు. రోజా భర్త సెల్వమణి సొంత ప్రాంతం తమిళనాడు. దీంతో రోజా డీఎంకే కార్యక్రమానికి హాజరుకావడంపై పెద్ద చర్చ జరుగుతోంది. తమిళనాడు ఎన్నికల్లో రోజా డీఎంకే అనుకూలంగా ప్రచారం చేస్తారని ఓ వర్గం మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతోంది. ఈ వార్తలను రోజా ఖండిస్తున్నారు. తన పర్యటన పూర్తి వ్యక్తిగతమని, తమిళ రాజకీయాలతో తనకు పనిలేదని చెబుతున్నారు. స్టాలిన్ పుట్టినరోజు వేడుకలకు రోజా వెళ్లడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇందులో రాజకీయం ఏదీ లేదని ఆమె చెబుతున్నప్పటికీ, ఆ పార్టీ అధినేత జగన్ వ్యూహం ఏమిటి అన్న ప్రశ్న ఎక్కువగా వినిపిస్తోంది. గత నెలలో వైఎస్ ఇంట పెళ్లి వేడుకకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ హాజరయ్యారు. జగన్ సీఎంగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు సైతం స్టాలిన్ వచ్చారు. అంతేకాకుండా ఇద్దరి మధ్య వ్యాపార సంబంధాలు ఉన్నాయన్న ప్రచారం జరుగుతోంది. ఈ పరిస్థితుల్లో తమిళనాడు ఎన్నికలలో స్టాలిన్ కు జగన్ మద్దతు ప్రకటిస్తారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం తమిళనాడులో త్రిముఖ పోటీ నెలకొంది. డీఎంకే ఆధ్వర్యంలో ఒక కూటమి, అన్నాడీఎంకే ఆధ్వర్యంలో బీజేపీ కూటమి హోరాహోరీగా తలపడుతున్నాయి. ఇదే సమయంలో సినీ నటుడు విజయ్ కూడా తన పార్టీ టీవీకేను రేసులో తొలివరుసకు తీసుకువచ్చారని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో ఏపీ సరిహద్దుల్లో ఉన్న తమిళ ప్రాంతంలో వైసీపీ ప్రభావం ఉంటుందనే అంచనాతో డీఎంకే అధినేత స్టాలిన్ పావులు కదుపుతున్నారని అంటున్నారు. ారాశ్రీంశీ =ఘుం – నెల రోజుల్లో రెండోసారి.. సీఎం చంద్రబాబుతో పవన్ ప్రత్యేక భేటీ! మ్యాటరేంటో..? వైసీపీ నాయకత్వంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయనే సంకేతాలు ఇవ్వడం ద్వారా ఏపీ–తమిళనాడు సరిహద్దుల్లో ఓటు బ్యాంకును పదిలం చేసుకోవడం, జగన్ రెడ్డికి మద్దతుగా నిలిచే సామాజికవర్గాలను ఆకర్షించాలని చూస్తున్నారని అంటున్నారు. అయితే స్టాలిన్ ప్రయత్నాలకు జగన్ రెడ్డి ఎంతవరకు సానుకూలంగా వ్యవహరిస్తారనేది ఆసక్తి రేపుతోంది. తమిళనాడులో సీఎం స్టాలిన్ కు జగన్ దగ్గరైతే కేంద్రంలోని అధికార బీజేపీ ఆగ్రహానికి గురికావాల్సివస్తుందని వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బీజేపీకి కోపం తెప్పించే పనిని జగన్ రెడ్డి చేస్తారా? అన్నదే మిలియన్ డాలర్ల ప్రశ్నగా చెబుతున్నారు. బీజేపీతో తొలి నుంచి సామరస్యంగా వ్యవహరిస్తున్న మాజీ సీఎం జగన్.. తమిళ ఎన్నికల కోసం బీజేపీతో సంబంధాలను దూరం చేసుకుంటారా? అంటూ ప్రశ్నిస్తున్నారు. మొత్తానికి మాజీ మంత్రి రోజా చెన్నై పర్యటన రాజకీయంగా పెద్ద చర్చకు తెరలేపినట్లైందని అంటున్నారు.

## గ్రామాల్లో మౌలిక అవసరాలకు ఇంటిపన్ను వసూళ్లు



**గుడ్లవల్లేరు:మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గ్రామాల్లో మౌలిక అవసరాలను నిర్వహించేందుకు ఇంటిపన్ను వసూళ్లు దోహదపడతాయని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ తెలిపారు. మంగళవారం గుడ్లవల్లేరులో నిర్వహించిన ఇంటి పన్నుల వసూళ్ల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. హౌస్ ట్యాక్స్, నీటి కుళాయి పన్నులు చెల్లించి గ్రామాభివద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. 'మన పన్ను -- మన గ్రామ అభివద్ధి' అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ కార్యదర్శి ఏజెఎల్ నరసింహారావు, బిల్ కలెక్టర్లతో కలిసి ఎంపీడీఓ ఇమ్రాన్ పన్నుల వసూళ్లలో పాల్గొన్నారు.

## అక్షర సందేశము



అందరికీ నచ్చేలా
పదిమంది మెచ్చేలా
వీలైతే బ్రతకాలి
ఆదర్శం చూపాలి
మనకు జన్మ నిచ్చినందుకు
మన కన్న తల్లిదండ్రులు
చదువు నేర్పినందుకు
గర్వపడాలి గురువులు
నలుగురికి సహకారము
కాసింత ఉపకారము
తప్పకుండా చేయాలి
అపకారం మానాలి
మానవ జన్మ సార్ధకము
కావాలోయ్! కావాలోయ్!
కన్నవారు సంతోషము
పొందాలోయ్! పొందాలోయ్!

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు,
ఎమ్మిగనూరు,సెల్:9966414580

# ఆరోగ్య హక్కులపై మహిళలకు అవగాహన అత్యవసరం

**- డాక్టర్ కె. ప్రభాదేవి**




**విజయవాడ, మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహిళల ఆరోగ్యం కేవలం వ్యక్తిగత అంశం మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధితో ముడిపడి ఉన్న మౌలిక మానవ హక్కు అని ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ కె. ప్రభాదేవి పేర్కొన్నారు. వాసవ్య నర్సింగ్ హోమ్‌లో డాక్టర్ సమరం అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన 1357వ వారాంత ఆరోగ్య సదస్సులో, మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె "మహిళల ఆరోగ్య హక్కు" అంశంపై ప్రసంగించారు. మహిళలకు సమానంగా, గౌరవంగా, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో వారి ఆరోగ్య హక్కులపై అవగాహన కల్పించడం మహిళా దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యమని ఆమె అన్నారు. ప్రతి మహిళకు గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో, ప్రసవానంతరం, కిశోరావస్థ, పునరుత్పత్తి దశ, మెనోపాజ్ దశలలో తగిన వైద్య సంరక్షణ పొందే హక్కు ఉందని తెలియజేశారు. పోషకాహారం, రక్తహీనత నివారణ, మాతృ మరణాల తగ్గింపు, కుటుంబ నియంత్రణ, మానసిక ఆరోగ్యం, స్తన క్యాన్సర్ మరియు గర్భాశయ క్యాన్సర్‌లకు స్క్రీనింగ్, లైంగిక , పునరుత్పత్తి ఆరోగ్యం వంటి అంశాలపై ప్రతి మహిళకు తప్పనిసరిగా అవగాహన అవసరమని ఆమె స్పష్టం చేశారు. మహిళలు తమ ఆరోగ్యానికి సంబంధించిన నిర్ణయాలను స్వయంగా తీసుకునే స్వేచ్ఛ కలిగి ఉండాలని, సరైన సమాచారం, సకాలంలో వైద్య సేవలు, గోప్యత , గౌరవం పొందే హక్కు ప్రతి మహిళకూ ఉందని వివరించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య అసమానతలు, ఆర్థిక అడ్డంకులు, సామాజిక సంకోచాలు వంటి సమస్యలను గుర్తించి వాటిని అధిగమించేందుకు ప్రభుత్వం , ఆరోగ్య వ్యవస్థలు చేపడుతున్న కార్యక్రమాలపై కూడా మహిళలు పూర్తి అవగాహన కలిగి ఉండటం అవసరమని సూచించారు. ఆరోగ్య సమస్యలను దాచకుండా సకాలంలో వైద్యులను సంప్రదించడం ఎంతో ముఖ్యమని, "నివారణే ఉత్తమ చికిత్స" అనే విషయాన్ని ప్రతి మహిళ గుర్తుంచుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన మహిళే ఆరోగ్యవంతమైన కుటుంబానికి పునాది అని గుర్తుచేస్తూ, ప్రతి మహిళ తన ఆరోగ్య హక్కును తెలుసుకొని సమర్థంగా వినియోగించుకోవాలని డాక్టర్ ప్రభాదేవి విజ్ఞప్తి చేశారు. సదస్సులో పాల్గొన్న మహిళలు తమ సందేహాలను అడిగి నిపుణుల ద్వారా సమాధానాలు పొందారు.

# రాష్ట్రం లో కల్తీ పాలన

**ప్రజాబలం లేక మేనేజింగ్ పాలిటిక్స్**
**చంద్రబాబు నైజం**
**మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి**





**ఇబ్రహీంపట్నం, మార్చి 03(వార్తా ప్రభ ప్రతినిధి):** రాష్ట్రంలో పూర్తిగా కల్తీ పాలన సాగుతుందని... ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచి అధికారం లాక్కున్న నాటినుండి చంద్రబాబుకు ప్రజాబలం లేక డైవర్ట్ పాలిటిక్స్ తో రాజకీయ పాపం గడుపుతున్నారని విమర్శించారు మాజీ విప్, మాజీ ఎమ్మెల్యే గండికోట శ్రీకాంత్ రెడ్డి. మంగళవారం ఇబ్రహీంపట్నంలో జోగి రమేష్ ను పరామర్శించారు. ఇంటిపై అల్లరి బుగ్గ దాడి చేసిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అభయ పడాల్సిన అవసరం లేదని అండగా ఉంటామని తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూచంద్రబాబుకు ఎప్పుడు ప్రజాదరణ లేదని.. మోసం చేసి ఎన్నికల్లో గెలవడం ఆయనకు అలవాటైపోయిందని అన్నారు. గెలిచిన తర్వాత డైవర్ట్ పాలిటిక్స్ తో కాలం గడుపుతారని అన్నారు. అందులో భాగంగా ప్రజల్లో విష ప్రచారం చేస్తారని, తిరుపతి లడ్డు వ్యవహారంలో ఇలాగే చేసి అభాసు పాలయ్యారని అన్నారు. డైవర్ట్ పాలిటిక్స్ లో భాగంగా అంబటి, జోగి రమేష్ ఇళ్లపై దాడులు జరిగాయన్నారు. పోలీసులు దగ్గరుండి, పెట్రోల్, యాసిడ్ బాంబులతో దాడులు దేనికి సంకేతమని, ఇంతటి దారుణాలు గతంలో ఎన్నడూ చూడలేదని అన్నారు. దళితులు, బీసీ లు అంటే ఈ ప్రభుత్వనికి చిన్న చూపు అని, దళితుడనే తిరువూరు ఎమ్మెల్యే ను వేధిస్తున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం వస్తే బీసీల రక్షణకు బలమైన చట్టాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. సంక్షేమ పథకాల ఊసు లేదు, అన్ని వర్గాలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం అని, లడ్డు విషయంలో చేసిన పాపం కూటమి ప్రభుత్వానికి శాపంగా మారిందని తెలిపారు.

# ధర్మ రక్ష ధర్మ నిధి కి విరాళాల వెల్లువ





**చెరుకుపల్లి మండలం మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లి లో ధర్మనిధి ధర్మ రక్ష కార్యక్రమాలకు పలువురు విరాళాలతో తమ సహకారాన్ని అందించడం అభినందనీయమని జిల్లా దేవాలయాల ప్రముఖ పొన్నపల్లి సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమానికి గుళ్ళపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ మన్నెం పవన్ కుమార్ డాక్టర్ జ్యోతి కళ్యాణి 2000 రూపాయలు ధర్మ రక్షా నిధికి జిల్లా దేవాలయాల ప్రముఖ పొన్నపల్లి సత్యనారాయణ కు అందజేశారు. మరి ఒకరు గుళ్ళపల్లి ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కాటూరి శ్రీనివాస్ రావు 1000 రూపాయలు అందజేశారు. గుళ్ళపల్లి లో ధర్మనిధికి విరాళాల వెల్లువ కొనసాగుతోంది. ప్రతి హిందువు కూడా ధర్మరక్షణ ధర్మానిది కార్యక్రమానికి తమ వంతు సహకరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జన్జనం హేమ శంకర్రావు. సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ పాల్గొన్నారు.

# ప్రజా సౌకర్యాలు కల్పనకు అధికారులు స్పందించాలి- జి. కోటేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజలకు మౌలిక సదుపాయాలైన వీధిలైట్లు, సైడ్ కాలువలు, మంచినీటి సౌకర్యం కల్పించవలసిన బాధ్యత నగరపాలక సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధు లు స్పందించాలని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈరోజు 45వ డివిజన్ కబేళా సెంటర్, భగత్ సింగ్ నగర్, ప్రాంతాల్లో పర్యటించి స్థానికుల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ముఖ్యంగా ఈ ప్రాంతంలో సైడ్ కాలువలు సక్రమంగా లేకపోవడం తో మురుగునీరు సక్రమంగా పారుదల కాకపోవటం జరుగుతుందని, అనేక పర్యాయాలు స్థానిక కార్పొరేటర్ కి విన్నవించుకున్నా పట్టించుకోలేదని వాపోయారు, అలాగే పైపులైన్లు లీకేజ్ రోడ్డు మీద ప్రవహిస్తున్న పట్టించుకునే వారు లేరని తెలిపారు, భగత్ సింగ్ నగర్ ముందు వీధిలైట్లు సక్రంగా లేనందున ప్రాంతమంతా చీకటిగా ఉంటుందని వీధి లైట్లు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా కోటేశ్వరరావు స్పందిస్తూ సంబంధిత సమస్యలను నగరపాలక సంస్థ అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ పర్యటనలో నగర పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, స్థానిక డివిజన్ పార్టీ కార్యదర్శి ఉప్పలపాటి శివప్రసాద రాజు, స్థానిక నాయకులు గురజాల కొండలరావు, పడాల తవుడమ్మ, పేర్ల నాగేశ్వరరావు, జ్యోతి, సావిత్రమ్మ, సామ్రాజ్యం, అభి తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూ పులివెందుల అసిస్టెంట్ ప్రొఫెసర్ మాలగొండ శివకుమార్ కు డాక్టరేట్




**పులివెందుల మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పులివెందుల లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ అనంతపురం (జేఎన్‌టీయూ) క్యాంపస్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న మాలగొండ శివకుమార్ డాక్టరేట్ పట్టా సాధించి విశిష్ట గుర్తింపు పొందారు. చెన్నైలోని వెల్ టెక్ రంగరాజన్ డా. సగుంతల =డణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు ఆయనకు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేశారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగంలో "3డి ఐసీ డిజైన్‌లో నాయిస్ కప్లింగ్ ఎఫెక్ట్స్ తగ్గింపు" అనే సమకాలీన అంశంపై ఆయన పరిశోధన చేపట్టారు. హై ఫ్రీక్వెన్సీ అప్లికేషన్లలో ఉపయోగించే 3డి ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లలో ఏర్పడే నాయిస్ కప్లింగ్ ప్రభావాలను లోతుగా విశ్లేషించి, వాటి తగ్గింపుకు ఆధునిక సాంకేతిక పద్ధతులను ప్రతిపాదించడం ఆయన పరిశోధనలో ముఖ్యాంశం. ఈ పరిశోధన ఫలితాలు భవిష్యత్తులో అధునాతన ఎలక్ట్రానిక్ పరికరాల రూపకల్పనకు, వేగవంతమైన మరియు స్థిరమైన కమ్యూనికేషన్ వ్యవస్థల అభివృద్ధికి దోహదపడనున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# కరాటే లో కెబిఎన్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**విజయవాడ పశ్చిమ, మార్చి 3:(వార్తా ప్రభ ప్రతినిధి)**ద వరల్డ్ షాటో కాన్ కరాటే ఆధ్వర్యంలో ఆదివారం (ఈ నెల 1) న నిర్వహించిన కరాటే పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు బ్లాక్ బెల్ట్ లు సాధించినట్లు కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె విద్యార్థులను అభినందించారు. ఆమె మాట్లాడుతూ ఫైన్ కళాశాల విద్యార్థిని ఎం.బాల సరస్వతి, ఎం. చరణ్, తేజ, గంగా పావని, ఎం.నేహా ఉల్లాల్, ఎం. అభిషేక్ 'బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్' సాధించినట్లు చెప్పారు. హిందూ హై స్కూల్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ జి.వరలక్ష్మీదేవిని అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్. రమేష్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు కూడా విద్యార్థులను అభినందించారు.

# ఆర్సీఎం చర్చి పునర్నిర్మాణం ప్రారంభోత్సవం



**ఇబ్రహీంపట్నం, మార్చి 03 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని జూపూడి గ్రామంలో ఆర్సీఎం చర్చి పునర్నిర్మాణ పనుల మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు రామినేని రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. త్వరగా నిర్మాణం పూర్తయి ప్రార్థనలు నిర్వహించే విధంగా పూర్తి సౌకర్యాలు కలగాలని ఆకాంక్షించారు. నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. ఇబ్రహీంపట్నం విచారణ కర్త ఫాదర్ బెల్లంకొండ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, చర్చి నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బొంత గంగరాజు, అవిటి రాజేశ్వరరావు, కొలిమర్ల నరసింహస్వామి, నునావత్ నరసింహ నాయక్, పచ్చిగోళ్ళ ఇశ్రాయేలు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ ఇంద్రకీలాద్రిపై కుంభాభిషేక మహోత్సవం

**మంత్రి నారా లోకేష్ కు ఆహ్వానం**



**విజయవాడ పశ్చిమ మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో జరిగే కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొనాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు ఆహ్వానం పలికారు. ఈ మేరకు ఆలయ అధికారులు, ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు మూడు రోజుల పాటు కుంభాభిషేక మహోత్సవం జరగనుంది. 8వ తేదీన అభిషేకం జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వి.కే శీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఆహ్వానపత్రిక



**విజయవాడ పశ్చిమ మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై తేది. 06.03.2026 నుండి 08.03.2026 వరకు జరుగబోయే కుంభాభిషేక కార్యక్రమం ఆహ్వానంను మంగళవారం మధ్యాహ్నాం రాష్ట్రముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వారికి దేవదాయ, దేవస్థానం యంత్రాంగం అందజేశారు. రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్ ఆధ్వర్యంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ), కార్యనిర్వహణాధికారి వికె శీనానాయక్ ముఖ్య మంత్రి వారికి కుంభాభిషేక ఆహ్వానం అందజేశారు. ఆలయ స్థానాచార్య వి. శివ ప్రసాద్ శర్మ, ప్రధాన అర్చకులు ఎల్. దుర్గా ప్రసాద్, వేద పండితులు, అర్చకులు ముఖ్యమంత్రివర్యులకు వేద ఆశీస్సులు అందజేసి, శ్రీ అమ్మవారి ప్రసాదం అందజేయగా, శ్రీ అమ్మవారి చిత్ర పటంను దేవదాయ శాఖ కమిషనర్, ఆలయం చైర్మన్, కార్యనిర్వాహణాధికారి అందజేశారు.

# అంగన్వాడీల అక్రమ అరెస్టులు దదుర్మార్గం

- ఇదేనా మహిళ సాధికారిత అంటే
- కూటమి ప్రభుత్వానికి సిఐటియు ప్రశ్న ... ?

**ఇబ్రహీంపట్నం, మార్చి 03(వార్తా ప్రభ ప్రతినిధి):** అంగన్వాడీలకు జీతాలు పెంచమంటే రాష్ట్ర ప్రభుత్వం కర్కాశంగా నిర్బంధించి అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఇబ్రహీంపట్నంలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూ అంగన్వాడీ లకు జీతాలు పెంచమంటే రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులో చేయడం అత్యంత దుర్మార్గమని, తక్షణమే అరెస్టు చేసిన అంగన్వాడీ కార్యకర్తలను నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల న్యాయమైన కోరికలో భాగంగా జీతాల పెంపు




రాష్ట్ర ప్రభుత్వం విషయంపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం సిఐటి ఆఫీసు నుంచి ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు. అంగన్వాడీలను నిర్బంధించడం అత్యంత పాసవిక చర్యని మహిళా సాధికారత అని చెప్పుకునే కూటమి ప్రభుత్వం అంగన్వాడి మహిళలను పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం సాధికారత ఎలా అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే పెరిగిన ధరలు పెరుగుతున్న ఖర్చులు ఇంటి అద్దెలు కరెంటు చార్జీలు పిల్లల స్కూల్ ఫీజులు నిత్యవసర వస్తువుల పెరుగుదల రీత్యా 9 సంవత్సరాల నుంచి ఎలాంటి జీతాలు పెంచకుండా వెట్టి చాకిరి చేస్తున్న అంగన్వాడీలకు తక్షణమే జీతాలు పెంచాలని లేనిపక్షంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు మండల అధ్యక్షురాలు కే బుల్లెమ్మ , కార్యదర్శి ఎస్ నిర్మల, ఉపాధ్యక్షురాలు ఎస్.కె రబ్బాని , కమిటీ నాయకులు సురేఖ , ముంతాజు , విజయలక్ష్మి అలివేలు కృష్ణకుమారి రజిని ప్రియదర్శిని, కృష్ణవేణి ,రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రేపు కన్నెవీడులో రచ్చబండను విజయవంతం చేయాలి

**- కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్**



**ఇబ్రహీంపట్నం, మార్చి 3 (వార్తా ప్రభ ప్రతినిధి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా ఈనెల 5న వత్సవాయి మండలం కన్నెవీడు గ్రామంలో జరగనున్న రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్ విజ్ఞప్తి చేశారు. కొండపల్లిలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతపురం జిల్లా నుంచి శ్రీకాకుళం జిల్లా వరకు ఈ యాత్రలు కొనసాగుతున్నాయని చెప్పారు. కన్నెవీడులో జరిగే రచ్చబండ కార్యక్రమానికి పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిల రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఉపాధి హామీ పథకం పరిరక్షణపై ప్రసంగిస్తారని తెలిపారు. కేంద్రంలో ఎంజీఎన్ ఆర్ఈజీఎస్ చట్టాన్ని రద్దుచేసి కొత్త చట్టని తెచ్చే దూరాలోచనలో ఉన్న మోడీ నిర్ణయాన్ని ఉపాధి హామీ కూలీలకు తెలియజేసి, గ్రామీణ కార్మికుల హక్కులు ఉపాధి హామీ చట్ట పరిరక్షణ తదితర అంశాలపై స్పందిస్తారని చెప్పారు. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, ప్రజలు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ చార్జి కర్నాటి అప్పారావు, చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్, అక్కల నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన మహిళతోనే సమాజాభివృద్ధి సాధ్యం

**- ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ బి. సత్యనారాయణ.**



**మచిలీపట్నం** మార్చి 3 **:(వార్తా ప్రభ ప్రతినిధి)** మహిళల భద్రతే ప్రాధాన్యంగా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల లో భాగంగా కృష్ణాజిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మచిలీపట్నం పోలీస్ యూనిట్ హాస్పిటల్ నందు మహిళా పోలీసు సిబ్బంది, కుటుంబ సభ్యుల కోసం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాలపై మెడికల్ క్యాంపు శిబిరాన్ని అదనపు ఎస్పీ బి.సత్యనారాయణ ప్రారంభించారు. మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటామని దానికి ముందుగా ఈ వారోత్సవాలను నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ వారికున్న ఆరోగ్య సమస్యలను పరిశీలించేందుకు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరిచే దిశగా ఈ మెడికల్ క్యాంపును నిర్వహించడం జరిగిందని అడిషనల్ ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ గారు మాట్లాడుతూ మహిళా సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ అత్యంత ముఖ్యమని, నిరంతర ఆరోగ్య పరీక్షలు అవసరమని పేర్కొన్నారు. మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. విధులకు ఎంత ప్రాధాన్యతిస్తామో అలాగే మన ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక దృష్టి కేటాయించాలని వ్యాయామం చేస్తూ, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. రమేష్ బాబు ,సిబ్బంది పాల్గొన్నారు

## సందడిగా హోలీ...



**గుడ్లవల్లేరు:మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండల కేంద్రంలోని శ్రీ సాయి విద్యానికేతన్ అధినేత సింగంశెట్టి ఆదినారాయణ(చినమాస్టారు) ఆధ్వర్యంలో మంగళవారం హోలీ పండుగ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు సందడి చేశారు. రంగులు జల్లుకొని ఆనందాలతో కేరింతలు కొట్టారు. హోలీ పండుగ కుల, మతాలకతీంగా జరుపుకోవటం దేశంలోని సర్వమత సౌభ్రాతత్వానికి నిదర్శనమని చినమాస్టారు అన్నారు.

## ఒకే బైక్‌పై నలుగురు స్కూల్ మైనర్లు

**నిర్లక్ష్యానికి హద్దుల్లేవు.**




**మచిలీపట్నం** మార్చి 3 **:(వార్తా ప్రభ ప్రతినిధి)**పట్టణంలోని ప్రధాన రహదారిపై నలుగురు స్కూల్ మైనర్లు ఒకే ద్విచక్ర వాహనంపై ప్రయాణించిన ఘటన తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. హెల్మెట్‌లు లేకుండా, ట్రాఫిక్ నిబంధనలను పూర్తిగా పక్కనపెట్టి రహదారిపై నిర్లక్ష్యంగా ప్రయాణించిన ఈ దృశ్యం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. 18 సంవత్సరాలు నిండని మైనర్లకు వాహనం నడపడం చట్ట విరుద్ధం. అదేవిధంగా ద్విచక్ర వాహనంపై డ్రైవర్‌తో పాటు ఒక్కరికి మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, నలుగురు కలిసి ప్రయాణించడం చట్టాన్ని బహిరంగంగా ఉల్లంఘించినట్లే అవుతుంది. ఇది కేవలం నిబంధనల ఉల్లంఘనే కాదు -- ప్రాణాలతో ఆటలాడటమే అని అభిప్రాయం ప్రజల వ్యక్తం అవుతుంది. తల్లిదండ్రుల నిర్లక్ష్యం, పోలీసుల పర్యవేక్షణ లోపం, ట్రాఫిక్ నియంత్రణలో సడలింపు వంటి అంశాలే ఇలాంటి ఘటనలకు కారణమవుతున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. చిన్న వయస్సులోనే చట్టాలను ధిక్కరించే ధోరణి పెరగడం సమాజానికి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి ఘటనలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, మైనర్లకు వాహనాలు అందిస్తున్న తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు భద్రత విషయంలో ఇకపై ఎలాంటి రాజీ ఉండకూడదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## రాజముద్ర తోనే సమస్యలకు చరమగీతం

**పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య..**

**పెనుగంచిప్రోలు, మార్చి 3( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం, లోని కొల్లికుళ్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అర్హులైన లబ్ధిదారులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపా ల్ తాతయ్య మాట్లాడుతూఆస్తి అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ హక్కు అని పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో వ్యక్తిగత ఫోటోలతో ముద్రించిన పాసుపుస్తకాలు ఇవ్వడం వల్ల అనేక సాంకేతిక మరియు న్యాయ సంబంధిత సమస్యలు తలెత్తాయని, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రత్యేకంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోతో ముద్రించిన పుస్తకాల విషయంలో ప్రజల్లో గందరగోళం ఏర్పడిందని, భూమి రికార్డుల విషయంలో స్పష్టత లోపించిందని విమర్శించారు. ఇప్పుడైతే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారిక రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తూ, భూ యజమానులకు న్యాయ పరిరక్షణ కల్పిస్తోందని తెలిపారు. రాజముద్ర ఉన్న పాసుపుస్తకాలు ప్రభుత్వ అధికారిక ధృవీకరణకు ప్రతీకగా నిలిచి, భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు తావులేకుండా చేస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం



పెనుగంచిప్రోలు గ్రామంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ నందు పెనుగంచిప్రోలు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 10 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 487,572 (4 లక్షల 87 వేల 572) రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య స్వయంగా బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు తహసీల్దార్ శాంతి లక్ష్మి, వీ ఆ ర్వో ఉన్నం అనూష,మరియు స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.


## సమస్యలు పరిష్కరించే సత్తా లేక అరెస్టు లా - సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్యం

**గన్నవరం,** మార్చి 3 **:(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ దర్నా చౌక్ లో సమస్య ల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన కార్యక్రమం కొనసాగిస్తున్న అంగన్వాడీ నాయకులను సోమవారం అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ. మంగళవారం అంగన్వాడీ వర్కర్స్ ఛ హెల్పర్స్ యూనియన్ సిఐటియు గన్నవరం ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చింతపల్లి పాపారావు భవనం నుండి వందలాది మంది అంగన్వాడీ లు ప్రదర్శన గా బయలుదేరి గాంధీ చౌక్ మీదగా వెంకటేశ్వర థియేటర్ వరకు వెళ్లి అక్కడ నుండి తిరిగి పాత స్టేట్ బ్యాంకు నుండి చింతపల్లి పాపారావు భవనం నకు చేరింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షు రాలు ఎ కనకదుర్గ అధ్యక్షతన జరిగిన సభలో వెంకటేశ్వరరావు మాట్లాడు తూ కూటమి ప్రభుత్వం అంగన్వాడీ లకు ఇచ్చిన హామీ మేరకు సమస్య లు పరిష్కారం చేయాలని కోరడమే నేరమా అని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో 42 రోజులు జరిగిన సమ్మె నేపథ్యంలో నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుండి ప్రతి శాసనసభ్యుడు అంగన్వాడీ సమస్య లు న్యాయమైనవని, మేము అధికారం లోకి రాగానే మీ సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి టిడిపి ఎన్నికల మేనిఫెస్టో లో చేర్చి అంగన్వాడీ ల ఓట్లతో అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అంగన్వాడీ లను మోసం చేయడమే కాకుండా కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 7వేల వేతనాన్ని 11,500 లకు పెంచారని కూటమి ఎమ్మెల్యే లు తప్పుడు ప్రకటనతో ప్రజలను ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే సత్తా లేక, కనీసం పోరాటం చేస్తున్న యూనియన్ లతో చర్చించే దానికి కూడా సాహసం చేయలేని కూటమి ప్రభుత్వం అర్ధరాత్రి అధికారులను రాయబారం పంపిన మీరు అర్థాంతరంగా అరెస్టులు పర్వం కొన సాగించారని అన్నారు. సమస్యలను శాంతియుతంగా పరిష్కారం చేయవలసిన ప్రభుత్వం కుట్రపూరితమైన ఆలోచన లతో బాధితులైన




అంగన్వాడీ మహిళలను, రాష్ట్ర ప్రజలను మోసం చేసే విదంగా తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని విమర్శ చేశారు. ఏది ఏమైనా సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ఈ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా క్లస్టర్ కార్యదర్శి బేత శ్రీనివాసరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజనాల సురేష్, సిఐటియు గన్నవరం మండల కన్వీనర్ బెజవాడ తాతబ్బాయి, రైతు సంఘం మండల కార్యదర్శి సూరగాని సాంబశివరావు అంగన్వాడీ లకు సంఘీభావం తెలియజేస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు మిరప నాగేశ్వరావు, అంగన్వాడీ వర్కర్స్ ఛ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు నాయకులు ఎం శాంతి, ఎం రమాదేవి, ఎ నాగలక్ష్మి, పుష్ప, రమాదేవి, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనాథపల్లి అద్దంకి నాంచారమ్మ అమ్మవారిని దర్శించుకున్న విక్కుర్తి



**కోడూరు, మార్చి 3( వార్తా ప్రభ) :**ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు, విక్కుర్తి వీర రాఘవయ్య ఫౌండేషన్ చైర్మన్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు కోడూరు మండలంలోని విశ్వనాథపల్లి గ్రామంలో కొలువుతీరిన శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామ ప్రముఖుల ఆహ్వానం మేరకు మంగళవారం ఉదయం వార్షిక జాతర మహోత్సవాలను పురస్కరించుకుని శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారిని విక్కుర్తి శ్రీనివాస్ దర్శించుకుని, పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు విక్కుర్తికి ఆలయ కమిటీ చైర్మన్ తోట సూర్య నరసింహారావు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి, సత్కరించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తోట సాంబశివరావు, ఆలయ ధర్మకర్త రవి, బచ్చుల కుమారి, బొలిశెట్టి విఠల్ రావు, సనకా రజని, వీరంకి కొండలరావు, బడే పిచ్చయ్య, ధూళిపూడి రమాదేవి, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పనాతి వెంకటేశ్వరరావు, కొప్పనాతి తాతయ్య, రేపల్లె ప్రతాప్,సనకా వెంకటేశ్వరరావు, విక్కుర్తి రాంబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, పులిగడ్డ చంద్ర, రేపల్లె ఈశ్వరరావు, పున్నయ్య చౌదరీ తదితరులు పాల్గొన్నారు.

## ఆదూరుపల్లి టపాసుల దుకాణం ఆకస్మిక తనిఖీ

**ఫైర్ సేఫ్టీ , దుకాణం లైసెన్సు, పనిచేసే విధానం పరిశీలన**





**చేజర్ల మార్చి 03 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లా చేజర్ల మండలంలోని ఆదూరుపల్లి గ్రామంలో చేజర్ల మండల తహశీల్దారు ఆర్.మస్తానయ్య మరియు సంఘం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు చేజర్ల స్టేషన్ హౌస్ అధికారి అయిన జె. తిరుమలరావు కలిసి మంగళవారం ఆదూరుపల్లిలో ఉన్న టపాసుల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేయడం జరిగినది. ఇందులో భాగంగా అక్కడ ఉన్న పరికరాలను వారు క్షుణ్ణంగా పరిశీలించడం జరిగినది. అలాగే దుకాణానికి సంబంధించిన లైసెన్సు పత్రాలను పరిశీలించడం జరిగినది. టపాసులు తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. తయారు చేసే సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాటిస్తున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఇటీవల అనేక సందర్భాలలో టపాసు గోడౌన్లో జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని తగిన భద్రత ఉందా లేదా అని పరిశీలించారు. లైసెన్సు లేని టపాసుల దుకాణాలు నిర్వహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు దుకాణదారులకు హెచ్చరికలు చేశారు. టపాసుల దుకాణంలో ఫైర్ సేఫ్టీ కచ్చితంగా ఉండాలని వారు సూచించారు. ఇష్టానుసారంగా దుకాణాలు నిర్వహిస్తే వాటి పరిణామం చాలా తీవ్రంగా ఉంటుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. అనేక సందర్భాలలో ఇటీవల టపాసుల గోడౌన్లలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని టపాసులు తయారుచేసే దుకాణాలను పరిశీలించామని వారు తెలిపారు.

## సర్దార్ అభినంద్ యాదవ్ కు ఘన నివాళి





**గుంటూరు:** మార్చి 3 **:(వార్తా ప్రభ ప్రతినిధి)**వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ మరియు శ్రీ కృష్ణ అకాడమీ వారి ఆధ్వర్యంలో కీర్తిశేషులు పాశం సర్దార్ అభినంద్ యాదవ్ గారి సంస్మరణ సందర్భంగా నాయుడుపేటలోని డంపింగ్ యార్డ్ నందు నివసిస్తున్న నిరుపేదలకు పెద్ద ఎత్తున వస్త్ర దానం తో పాటు బియ్యం, పిల్లలకు బిస్కెట్లు, పండ్లు మరియు అన్నదాన కార్యక్రమం జరిగింది. సవేరా పెరల్ అపార్ట్మెంట్, వికాస్ నగర్, గుంటూరు నందు నివసిస్తున్న రాణా వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ అయిన సుంకర పార్థసారథి అపార్ట్మెంట్ నివాసితులు వద్ద సేకరించిన వస్త్రములను ట్రస్ట్ చైర్మన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ కు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ మాట్లాడుతూ దైవం పంపిన ఒక మానవత్వపు శిఖరం అభినంద్ యాదవ్, డంపింగ్ యార్డ్ ప్రజల ఆకలి తీర్చి, అనాధ పిల్లల చదువు కోసం పాటుపడి, అనాధ పిల్లల, వృద్ధాశ్రమంలో చేయూత నందించిన మీరు చిరస్మరణీయులు. ట్రస్ట్ సభ్యులు కోనంకి మురళీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ నిస్వార్థ ప్రేమకు ప్రతిరూపమైన మీ సామాజిక సేవ మాకు ఎంతో ఆదర్శనీయం మీ ఆశయాలను, ఆలోచన విధానాలను కొనసాగిస్తాం. అన్ని రంగాలలో మీరు అందించిన సేవలు అభినందనీయం, వర్ధిల్లాలి మీసేవ. కె.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలరాజు మాట్లాడుతూ మన పరిసర ప్రాంతాలలో నివసించే నిరుపేదలకు వారి అవసరార్థం మనకు తోచినంత సహాయం చేయడం మంచి కార్యక్రమం. మనమందరం కూడా నెలలో కొంత డబ్బులు కేటాయించుకుని వాటితో మనకి వీలైనంతవరకే నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందజేయవచ్చు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ అకాడమీ విద్యార్థులు బాల హనుమాన్, వినయ్ బాబు, లోహిత్, సాయి తేజ, భరత్ మరియు రామకృష్ణ పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మొగిలి దయ

**సత్కరించి అభినందనలు తెలిపిన జోగి రమేష్**



**ఇబ్రహీంపట్నం,మార్చి 03 (వార్తా ప్రభ ప్రతినిధి):** వైయస్సార్సీపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొండపల్లికి చెందిన కౌన్సిలర్ మొగిలి దయ సాగర్ నియామకమయ్యారు. పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ... ముఖ్యంగా యువకులను ఉత్సాహపరుస్తూ అనేక కార్యక్రమాలు చేస్తున్న దయా చేస్తున్న సేవలు గుర్తించి పార్టీ కేంద్ర కార్యాలయం ఆయనకు కీలక బాధ్యతలు అప్పజెప్పింది. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నంలో మాజీ మంత్రి మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ ను మర్యాద పడకుండా కలిశారు దయా. శాలువాతో ఘనంగా సత్కరించి అభినందన తెలిపారు జోగి రమేష్. పార్టీని మరింత బలోపేతం చేయాలని, యువకులను ఉత్సాహపరిచి పార్టీ కార్యక్రమాలలో పాల్గొనేలా చేయాలని, 2029 లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు కష్టపడాలని సూచించారు జోగి రమేష్. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు పోరంకి శ్రీనివాసరాజు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా 38వ వార్షికోత్సవ వేడుకలు...





**గుడ్లవల్లేరు:మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎ .వి.ఎస్.ఎమ్ అండ్ వి.వి.ఆర్. ఎస్.ఆర్ ఇంగ్లీషు మీడియం స్కూల్లో 38వ వార్షికోత్సవ వేడుకలలో మూడవ రోజు సాంస్కృతిక దినోత్సవంతో అంగరంగ వైభవంగా వేడుకలు ముగిశాయి. నంది పురస్కార గ్రహీత శీరం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కె.జి చిన్నారులు ప్రదర్శించిన విచిత్ర వేషధారణలు, ప్రాథమిక, మరియు ఉన్నత తరగతుల విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద, పాశ్చాత్య, దేశభక్తి నత్యాలు, సింధూర్ ఆపరేషన్లో మహత్తర త్యాగాలు చేసిన భారతీయ వీర అమర జవాన్లకు నివాళిగా చేసిన ప్రత్యేక నత్యం మొదలైనవి అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల ప్రతిభ పరీక్షల్లో విజేతలైన విద్యార్థులకు, వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు వల్లభనేని సుబ్బారావు, కో సెక్రటరీ--కరస్పాండెంట్ వల్లూరుపల్లి రామకృష్ణ, పాలిటెక్నిక్ ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల ప్రిన్సిపాల్స్ ఎన్.ఎస్.ఎస్.వి.రామాంజనేయులు, ఎన్.రాజశేఖర్, డాక్టర్ బి.కరుణకుమార్, డాక్టర్ పి.కోదండరామారావు, డాక్టర్ ఎ లక్ష్మణరావు, వి.ఎ.కుంజుమన్, డైరెక్టర్ ఎన్.శ్రీనివాసమూర్తి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# ఉత్సాహంగా జనసేన ఉద్యమి నమోదు.





**నెల్లూరు, మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** "ఉద్యమి" అంటే ప్రజల కష్టాలకు స్పందించే మనసు, సమస్యలపై పోరాడే ధైర్యం, పార్టీ ఆశయాలు--సిద్ధాంతాల కోసం నిలబడే వ్యక్తి. ఈ భావంతోనే పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు "ఉద్యమి"గా నామకరణం చేశారని అనిపిస్తుంది. సభ్యత్వం తీసుకున్న సుబ్రహ్మణ్యం గారి మాటలు వింటుంటే ఈ భావన స్పష్టంగా కనిపిస్తుంది.కిషోర్ గునుకుల–జనసేన తడికల బజార్ సెంటర్, నెల్లూరు సిటీ 8వ డివిజన్లో గుర్రం కిషోర్ ఆధ్వర్యంలో మెంబర్షిప్ డ్రైవ్ స్టాల్ ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ తదితరులు చుట్టుపక్కల ఉన్న షాపులను సందర్శిస్తూ ఉద్యమి నమోదు ప్రక్రియను చేపట్టారు.ఈ సందర్భంగా ఉద్యమి గా నమేదు చేసుకున్న సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, తన కుమారుడు డల్లాస్లో చదువుతున్నప్పుడు ఎదురైన ఇబ్బందుల సందర్భంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ఆశ్రయించగా గునుకుల కిషోర్, నూనె మల్లికార్జున యాదవ్ తదితర నాయకుల సహకారంతో సమస్య పరిష్కారమై చదువు సజావుగా కొనసాగుతోందని తెలిపారు. కృతజ్ఞతగా ఆయన ఉద్యమి నమోదుకు ముందుకొచ్చారు.జిల్లాలో లక్ష ఉద్యమి నమోదును లక్ష్యంగా పెట్టుకుని జిల్లా పర్యవేక్షకులు, చైర్మన్ మరియు జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ గారి ఆధ్వర్యంలో,సమన్వయకర్త ప్రభుత్వ విపా,తాడేపల్లి ఎం.ఎల్. ఏ .బొలిసెట్టి శ్రీనివాస్ సూచనల తో కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ లక్ష్య సాధనలో పార్టీ నాయకులు, వీర మహిళలు మరియు సాధకులు ప్రజలను చేరుకుని స్వచ్ఛంద నమోదు కార్యక్రమాన్ని విస్తరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో 8వ డివిజన్ నాయకులు గుర్రం కిషోర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, మేకల ప్రసాద్ యాదవ్, నందిని, గుత్తి శ్రీకాంత్, పేనేటి శ్రీకాంత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.సభ్యత్వ నమోదు కోసం పేరు, ఫోటో, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు వివరాలను సూచించిన ఫోన్ నంబర్లకు పంపాలని నిర్వాహకులు తెలిపారు.

# ప్రభుత్వ తీరుతో వెంకన్నకూ డ్యామేజీ

● రెండేళ్లుగా రాష్ట్రంలో పరిస్థితులు బాధాకరం ● బడ్జెట్ లో సంక్షేమ పథకాలకు కేటాయింపులు శూన్యం ● బిఆర్ నాయుడు విషయంలో ఆధారాలు లేకుండా వైసిపి నేతలు ఆరోపించారు ● ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి





**ఇబ్రహీంపట్నం, మార్చి 03 (వార్తా ప్రభ ప్రతినిధి):** తిరుపతి లడ్డూపై కూటమి ప్రభుత్వం వెంకన్న స్వామిని డ్యామేజ్ చేసిందని మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆరోపించారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో ఇటీవల టీడీపీ నేతల దాడిలో ధ్వంసమైన మాజీ మంత్రి జోగి రమేష్ నివాసాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. జోగి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బుగ్గన మీడియాతో మాట్లాడుతూ తిరుపతి లడ్డూ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం, నిర్మాత, హీరో, విలన్, కమిడియన్లు అంతా కూటమి వారేనని, అందుకే శాసన మండలిలో చర్చ జరగనివ్వడం లేదన్నారు.రెండేళ్ల నుంచి రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే బాధగా ఉందన్నారు. మాజీ మంత్రి జోగి ఇంటిపై కేవలం ఒక 30 మందితో పూర్తి ప్రణాళికతో పోలీసులే ఎస్కార్ట్ ఇచ్చి దాడి చేయించినట్లు వీడియోల ద్వారా స్పష్టమవుతోందన్నారు. పసుపు రంగు రోప్ తో పోలీసుల సమక్షంలో దాడి దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ఇంటిపై బాంబులు, యాసిడ్ తో దాడులు చేయడం ఎక్కడా చూడలేదన్నారు. అంబటిపై కూడా ఇలాగే దాడికి పాల్పడ్డారని చెప్పారు. టీడీపీలో మహిళలు అసభ్యకరంగా మాట్లాడటం, నేరుగా దాడుల్లో పాల్గొనడం, కొత్త సాంప్రదాయానికి తెర లేపారని, ఇదేనా మన సంస్కృతి, సంప్రదాయం అని ప్రశ్నించారు.కక్షపూరితంగా వరుస కేసులు పెట్టడమే కాకుండా ఆధారాలు సృష్టిస్తున్నారని తెలిపారు. ఇలాంటి ఘటనలతో వివిధ రాజకీయ పార్టీలకు మీరు ఏం నేర్పుతున్నారని ప్రశ్నించారు. ఏదీ శాశ్వతం కాదని, మంచి చేస్తే గుర్తు పెట్టుకుంటారని, ఇలా దాడులు, అక్రమ కేసులు వారికే నష్టమన్నారు. కృతజ్ఞతకు, ఆశకు పోటీ పెడితే ఆశే గెలుస్తుందన్నారు. ప్రజలకు ఆశచూపి కూటమి ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. బడ్జెట్ లో సంక్షేమ పథకాలకు కేటాయింపులు లేకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు.టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు వ్యవహారంపై ఆధారం లేకుండా మాట్లాడటం వైసీపీ నేతలకు అలవాటు లేదన్నారు. ఆధారం లేకుండా మాట్లాడితే జగన్ ఉపేక్షించరన్నారు. చంద్రబాబు అనుభవం మంచి పరిపాలనకు వినియోగించాలని సూచించారు. పద్ధతులు మార్చుకోకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# కెడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో 4 కోట్ల రుణాల పంపిణీ.

## మూడు కొత్త బ్రాంచ్‌ల ప్రకటనతో గ్రామీణాభివృద్ధికి నూతన దిశ



**విజయవాడ, మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏపీఐఐసీ కాలనీ, కోగంటి రామ తులసమ్మ కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (కెడీసీసీ బ్యాంక్) ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు, రైతులకు మొత్తం ?4 కోట్ల రుణాలను మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం మరియు విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ రావు పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రఘురాం మాట్లాడుతూ, రెడ్డిగూడెం, శీలక్ష్మీపురం, వెల్లటూరు ప్రాంతాల్లో మూడు కొత్త బ్రాంచ్‌లను ప్రారంభించనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ నిర్ణయం గ్రామీణ ప్రజలకు పెద్ద వరమని, ఇకపై రైతులు, మహిళలు నగరాలకు వెళ్లకుండా తమ గ్రామాల్లోనే బ్యాంకింగ్ సేవలు పొందగలరని తెలిపారు. సహకార రంగాన్ని గ్రామాల దాకా విస్తరించడం ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.డ్వాక్రా ఉద్యమాన్ని ప్రవేశపెట్టి మహిళలకు ఆర్థిక స్వావలంబనకు పునాది వేసిన దూరదృష్టి గల నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారి ఆలోచనలే ఈరోజు మహిళా సంఘాల విజయగాథకు కారణమని ఆయన పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలు స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాలు, పశుపోషణ, వ్యవసాయ అనుబంధ రంగాల్లో ముందుకు సాగేందుకు ఈ రుణాలు దోహదపడతాయని తెలిపారు. రైతు బలపడితే గ్రామం బలపడుతుంది, మహిళ బలపడితే సమాజం అభివృద్ధి చెందుతుంది అనే సందేశాన్ని ఆయన స్పష్టంగా వెల్లడించారు.ఎమ్మెల్యే గద్దె రామమోహన్ రావు మాట్లాడుతూ కెడీసీసీ బ్యాంక్ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామీణాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తోందన్నారు. కొత్త బ్రాంచ్‌ల ప్రారంభం వల్ల స్థానికంగా డిపాజిట్లు, పంట రుణాలు, స్వయం ఉపాధి రుణాలు మరింత సులభంగా అందుతాయని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో మహిళా సాధికారత, రైతు సంక్షేమం, పారదర్శక పరిపాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలుగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం సహకార శక్తి, మహిళా శక్తి, రైతు శక్తి సమన్వయానికి ప్రతీకగా నిలిచింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది వేస్తూ, ప్రతి కుటుంబానికి ఆర్థిక స్వావలంబన కల్పించాలనే సంకల్పంతో కెడీసీసీ బ్యాంక్ ముందుకు సాగుతోందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవినేని అపర్ణ , ముమ్మినేని ప్రసాద్,మాజీ హుడా చైర్మన్ తూమాటి ప్రేమ్ నాథ్ కేడీసీసీ సీఈఓ శ్యాం మనోహర్ ఏపీఐఐసీ కాలనీ అధ్యక్షులు పాతూరి సాంబశివరావు, స్థానిక పెద్దలు వక పట్ల గోపాలకృష్ణ (నాని), పామర్తి కిషోర్ బాబు, కోడూరు ఆంజనేయ వాసు, గొల్లపూడి నాగేశ్వరరావు మరియు కేడీసీసీ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# కుంభాభిషేకాన్ని మహోద్భుతంగా నిర్వహిద్దాం..

**- దసరా ఉత్సవాల స్థాయిలో ఏర్పాట్లుండాలి - అత్యున్నత ప్రమాణాలతో సౌకర్యాల కల్పన - మూడు రోజుల ఆధ్యాత్మిక శోభతో సామాన్య భక్తులకే పెద్దపీట - సమన్వయ శాఖల అధికారులు, సిబ్బందితో కంట్రోల్ రూమ్- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో మార్చి 6 నుంచి 8వ తేదీ వరకు శాస్త్రోక్తంగా, అత్యంత వైభవంగా కుంభాభిషేక మహోత్సవాన్ని మహోద్భుతంగా నిర్వహిద్దామని, దసరా ఉత్సవాల స్థాయిలో ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఆగమ శాస్త్రం ప్రకారం 12 ఏళ్లకోసారి ఆలయంలోని దైవికశక్తి పునరుద్ధరణకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న కుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లపై మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమన్వయ సమావేశం జరిగింది. కలెక్టర్ లక్ష్మీశ.. పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం, ఆలయ ఈవో వీకే శీనానాయక్ తదితరులు హాజరైన ఈ సమావేశంలో పవిత్ర క్రతువైన కుంభాభిషేక కార్యక్రమాలపై చర్చించి.. భక్తులకు చేస్తున్న, ఇంకా చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మొదటి రెండు రోజులు లక్ష చొప్పున, మూడో రోజున 1.5 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశముందనే అంచనాల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాల్సిన అవసరముందన్నారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ క్యూలైన్లతో పాటు అన్న ప్రసాదం, లడ్డూ ప్రసాదానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రత్యేకంగా గుర్తించి పాయింట్లలో తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లతో పాటు శానిటేషన్ ఏర్పాట్లు ఉండాలన్నారు. క్యూలైన్లలో తాగునీరు, మజ్జిగతో పాటు పులిహోర వంటి ప్రసాదాన్ని అందించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేయడంతో పాటు సెక్టార్ల వారీగా అధికారులు, సిబ్బంది బృందాలను నియమించాలని సూచించారు. వైద్య సేవల శిబిరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ తో పాటు ప్రత్యక్ష ప్రసారానికి ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. సమన్వయ శాఖల అధికారులు, సిబ్బందితో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్యూఆర్ కోడ్ ఫీడ్ బ్యాక్ వ్యవస్థను కూడా క్రియాశీలం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

**భక్తుల భద్రతకు భరోసా: సీపీ ఎస్వీ రాజశేఖరబాబు** కుంభాభిషేక మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు భక్తుల భద్రతకు భరోసాకల్పిస్తూ ఏర్పాట్లు చేస్తున్నామని పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు. డ్రోన్లు, సీసీ టీవీలు, ఏఐ కెమెరాలు వంటి సాంకేతికతను వినియోగిస్తామని.. పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణతో పాటు క్రౌడ్ మేనేజ్‌మెంట్‌కు ప్రణాళికాయుతంగా పనిచేయనున్నట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

**దసరా ఉత్సవాల స్ఫూర్తితో: వీఎంసీ ధ్యానచంద్ర** భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని, దసరా ఉత్సవాలతో పాటు అనేక కార్యక్రమాలను చిన్న ఇబ్బంది కూడా లేకుండా విజయవంతంగా నిర్వహించిన స్ఫూర్తితో కుంభాభిషేక మహోత్సవాన్ని కూడా విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయ శాఖల అధికారులతో కలిసి పనిచేయనున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తెలిపారు.ఆలయ ఈవో వీకే శీనానాయక్.. కుంభాభిషేక విశిష్టత, మూడు రోజుల ప్రత్యేక కార్యక్రమాలు, భక్తులకు చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. మార్చి 6న యాగశాలలో ఉదయం 8 గంటల నుండి జరిగే యాగశాల ప్రవేశం దగ్గరి నుంచి8వ తేదీన ఉదయం 9:34 నిమిషములకు మేషలగ్నంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి ప్రధాన ఆలయ ప్రాంగణంలో జరిగే కుంభాభిషేకం క్రతువు వరకు కార్యక్రమాలను వివరించారు. పవిత్ర కార్యక్రమం కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారి కరకమలములతో జరుగుతుందన్నారు. గౌరవ ముఖ్యమంత్రివర్యులు, గౌరవ ప్రజాప్రతినిధులు కూడా మహోత్సవానికి హాజరవుతారని.. ఈ నేపథ్యంలో కలెక్టర్ వారి సారథ్యంలో సమష్టి కృషితో ఆధ్యాత్మిక మహా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. మూడు రోజుల పాటు టికెట్లు లేకుండా ఉచిత దర్శనాలు ఉంటాయని, అదేవిధంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాల నేపథ్యంలో అంతరాలయం దర్శనంతో పాటు ఆర్జిత సేవలను రద్దు చేయడం జరుగుతుందని ఈవో వీకే శీనానాయక్ వివరించారు.సమావేశంలో విజయవాడ ఆర్డీవో టి.వి.సతీష్, ఆలయ ఈఈలు ఎల్.రమ, కోటేశ్వరరావు, అడిషనల్ డీసీపీ జి.రామకృష్ణ, శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, విద్యుత్, విజయవాడ నగరపాలక సంస్థ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలపై దాడి..

**సుమారు 15 టన్నుల బియ్యం స్వాధీనం**
**జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**
**ఒక్క బియ్యపు గింజ పక్కదారి పట్టినా సహించేది లేదని హెచ్చరిక**



**వీరుల పాడు, మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సోమవారం అర్ధరాత్రి వరకు పౌరసరఫరాలు, రెవెన్యూ అధికారుల సంయుక్త బృందం జరిపిన విస్తృత తనిఖీల్లో భాగంగా వీరులపాడు మండలం, జయంతి గ్రామంలో ఆకస్మికంగా దాడి నిర్వహించినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తెలిపారు.ఈ దాడిలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) కింద లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించినట్లు తెలిపారు.కాజా సత్యనారాయణకు చెందిన గోదాంలో సుమారు15 టన్నుల పీడీఎస్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. సీజ్ చేసిన 295 బస్తాల రేషన్ బియ్యాన్ని తదుపరి చర్యలు నిమిత్తం కంచికచర్ల ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించినట్లు చెప్పారు. అదేవిధంగా స్వాధీనం చేసుకున్న 8 వాహనాలను వీరులపాడు పోలీస్ స్టేషన్‌కు అప్పగించడం జరిగిందన్నారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ కొనసాగుతోందని.. నివేదికల ప్రకారం సంబంధితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పేదల కోసం ఉద్దేశించిన నిత్యావసర సరుకుల అక్రమ మళ్లింపును ఏ పరిస్థితుల్లోనూ సహించబోమని, ఒక్క బియ్యపు గింజా పక్కదారి పట్టడానికి వీల్లేదని స్పష్టం చేశారు. పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా నిరంతర తనిఖీలు చేస్తున్న ట్లు తెలిపారు.ఈ దాడిలో డీఎస్వో పి.వాణి, ఏఎస్‌వో వి.శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ లు బి.రామకృష్ణ, సీహెచ్ సుమతి, ఆర్ఐ కె.కిషోర్, స్థానిక వీఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, గంజాయి మాఫియాను అరికడదాం.

**యువత భవిష్యత్తును కాపాడుదాం -**
**ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం పిలుపు**



విజయవాడ, **మార్చి 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ లో రోజు రోజుకు పెరుగుతున్న డ్రగ్స్, గంజాయి మాఫియాను కట్టడి చేసేందుకు ప్రభుత్వం మరియు పౌరులు కృషి చేయాలని, యువత భవిష్యత్తును కాపాడాలని ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. మంగళవారం విజయవాడల మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం నాల్గవ అంతస్తులో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి ఎస్. అనిల్ కుమార్ పెద్దలను వేదిక పైకి ఆహ్వానించారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీదేవి తీర్మానం ప్రవేశపెట్టారు. వందన సమర్పణ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె. ప్రసన్న కుమార్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, జెవివి రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు, సామాజిక న్యాయ సంక్షేమ ఛైర్మన్ బాల కోటయ్య, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, ఐద్వా జాతీయ నాయకులు డి. రమాదేవి, కామ్రేడ్ జిఆర్కె పోలవరపు సాంస్కృతిక వేదిక కన్వీనర్ గోళ్ల నారాయణరావు, డాక్టర్ ఎం. సూర్యనారాయణ కాకినాడ జెవివి, ముస్లిం మైనార్టీ నాయకులు గుల్మా, సిద్ధార్థ కళాశాల రిటైర్ లెక్చరర్ బాలాంత్రపు ప్రసూన, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు కొరివి వినయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి దుర్గా భవాని, జన శిక్షణ సంస్థ డైరెక్టర్ పూర్ణిమ, అరవింద్ స్కూల్ డైరెక్టర్ ఇంద్రాణి, విజ్ఞాన భారతి స్కూల్ డైరెక్టర్ కె. శేషాద్రిరావు, సామాజిక వేత్త కె.వసుంధర, మ్యాథ్స్ ప్రొఫెసర్ లెనిన్ బాబు, పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు ఐ. రాజేష్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, ఎఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు లంక గోవిందరాజు, నాయకులు పద్మ, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మల్యాద్రి, ఆక్వా డెవిల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్. రామకృష్ణ, టీచర్స్ రత్నాకమల్, పద్మ, ఎం.బి.వి.కె బాధ్యులు పిన్నమనేని మురళి కృష్ణ, స్వరుపరాణి, జర్నలిస్ట్ నాయకులు ఎస్. వెంకట్రావు, పౌర సంక్షేమ సంఘం నాయకులు పున్నారావు, రిటైర్ ప్రిన్సిపాల్ సాంబిరెడ్డి, ప్రజారోగ్య వేదిక నాయకులు విజయ్ ప్రకాష్, ప్రైవేటు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ ఎం. సూర్యారావు, జాషువా సాంస్కృతిక వేదిక నాయకులు గుండు నారాయణరావు, విజ్ఞాన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీనివాస్, రజక వృత్తిదారుల సంఘం నాయకులు ఎం. భాస్కరయ్య, +వీూా రాష్ట్ర కార్యదర్శి పి. వెంకట్రావు, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మదుసుదన్, కాంతారావు, మత్స్యకారుల సంఘం నాయకులు కొల్లటి శ్రీను, విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ బాధ్యులు లక్ష్మయ్య, సామాజిక కార్యకర్త సంజీవ్, జెవివి నాయకులు రవి, శ్రీనివాస్, షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ నాయకులు కిరణ్, లైబ్రరీయన్ జెఎసి నాయకులు జగదీష్, కోచ్ యుగంధర్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై. రాము, నాయకులు శివ, బాసవ, కృష్ణ, లక్ష్మణ్, పిఎన్ఎం నాయకులు కవి,అప్పన్న ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేశ్వరరావు, కుమార్ స్వామి, షణ్ముఖ్, ఐద్వా నాయకులు సుధ, షకిల తదితర పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ ఇటీవలి కాలంలో రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం ఆందోళనకర స్థాయికి చేరుకుందని, ముఖ్యంగా యువత డ్రగ్స్, గంజాయికి బానిసలై తమ జీవితాలను, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల ప్రభావంతో యువతలో నేర ప్రవృత్తి పెరిగిందని.. ఇందులో టీనేజ్ యువతే ఎక్కువగా ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఓ అధ్యయనం ప్రకారం 12.9 ఏళ్లకే మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారు. స్కూల్, కాలేజీ, ఇంజినీరింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ, యూనివర్సిటీ ఎక్కడ పడితే అక్కడే విచ్చలవిడిగా చాక్లెట్, బిస్కెట్, టాబ్లెట్స్ రూపంలో విక్రయించి తమ లాభాలు కోసం యువతను నాశనం చేస్తున్నారు. ఈ గంజాయి మాఫియా కొంతమంది నిరుద్యోగ యువతను సాదానంగా వాడుకొంటున్నారు. రెండు నెలలు క్రితం నెల్లూరులో గంజాయి మాఫియాకు వ్యతిరేకంగా పోరాడిన పాపానికి పెంచలయ్య అనే యువజన నాయకుడిని అత్యంత దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే.

# గల్ఫ్ దేశాల్లో ఉన్న ప్రవాస ఆంధ్రులతో వీడియో కాల్ మాట్లాడి ధైర్యం చెప్పిన మంత్రి సుభాష్


- ఏపీ ఎన్ ఆర్ టి సి హెల్ప్‌లైన్ ద్వారా పూర్తి సహాయం అందిస్తామని భరోసా




**రామచంద్రపురం,మార్చి 3 (వార్తాప్రభ) :** గల్ఫ్ దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రవాస ఆంధ్రులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడి వారి పరిస్థితులను తెలుసుకున్నారు. ఇజ్రాయిల్ – ఇరాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం కారణంగా నెలకొన్న పరిస్థితులు,ఆయా దేశాల్లో చిక్కుకున్న తెలుగు వారిని క్షేమంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వారికి భరోసా కల్పించారు. యుద్ధ వాతావరణం కారణంగా కొన్ని విమానాశ్రయాలలో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎన్.ఆర్.ఐ సాధికారత వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, తాను ఎప్పటికప్పుడు పరిస్థితి పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. అక్కడ పనిచేస్తున్న కార్మికులకు ధైర్యం చెబుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటుందని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రవాస ఆంధ్రుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం అందించేందుకు Andhra Pradesh Non-Resident Telugu Society (APNRTS) ఈమెయిల్: helpline@apnrts.com లకు, 24/7 హెల్ప్ లైన్, 0918500027678 వాట్సాప్ ద్వారా సమాచారం అందించ వచ్చునన్నారు. గల్ఫ్ దేశాల్లో ఉన్న ఆంధ్రులందరూ ఆందోళన చెందకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లిన ప్రతి కార్మికుడి భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇరుదేశాల మధ్య త్వరలోనే శాంతి నెలకొని సాధారణ పరిస్థితులు ఏర్పడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న కార్మికుల ప్రతినిధి బొంతు నాగరాజు సంక్షోభ సమయంలో తమతో ప్రత్యక్షంగా మాట్లాడి ధైర్యం చెప్పినందుకు ప్రత్యేకంగా అభినందించారు. మస్కెట్ నుంచి బొంతు నాగరాజు, కట్టా నాగమల్లేశ్వరరావు, కువైట్ నుండి కట్టా భాస్కర్ అధ్యక్షులు బీసీ చైతన్య వేదిక గల్ఫ్ వ్యవస్థాపకులు, గల్ఫ్ శెట్టిబలిజ య–ువశక్తి సేవాసంస్థ, దుబాయ్ నుండి కడలి వెంకటకృష్ణ, UAE శెట్టిబలిజ ఐక్యసంఘం, ఖాతార్ నుండి పితాని సత్యనారాయణ(సత్యమూర్తి) బెహరిన్ నుంచి చింతపల్లి లక్ష్మీనారాయణ, సౌదీనుండి పితాని రాంబాబు తదితరులు మంత్రి సుభాష్ తో వీడియో కాల్ ద్వారా అక్కడి పరిస్థితులు వివరించారు. కార్మికుల పట్ల మంత్రి సుభాష్ కున్న చిత్తశుద్ధిని ప్రస్తుతించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆవుల చంద్రశేఖర్ కు ప్రతిష్టాత్మక అవార్డు

## –ఘనంగా సత్కరించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**మంగళగిరి,మార్చి 3 (వార్తాప్రభ) :** రాష్ట్ర అటవీ శాఖ సీనియర్ అధికారి, ఏపీ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు ముఖ్య కార్య నిర్వహణ అధికారి (సీఈవో) ఆవుల చంద్రశేఖర్ కు ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా మంగళవారం ప్రశంసాపత్రం, ఘనంగా సత్కారం అందుకున్నారు. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది "ఔషధ, సుగంధ మొక్కలు – ఆరోగ్యం – వారసత్వం – జీవనోపాధిని పెంపొందించడం" అనే అంశాన్ని ఐక్యరాజ్యసమితి నిర్ణయించింది. "హనుమాన్" ఫౌండేషన్ ప్రాజెక్టును డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా మానవ – వన్యప్రాణి సంఘర్షణను తగ్గించడమే లక్ష్యమని పవన్ చెప్పారు. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవ – వన్యప్రాణుల సంఘర్షణను నివారించి, సహాయం అందించే 'హనుమాన్' ఫౌండేషన్ ప్రాజెక్టును డిప్యూటీ సీఎం ప్రారంభించారు. జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్‌ను కూడా ఆవిష్కరించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అటవీ శాఖ చరిత్రలో నేడు కీలకమైన రోజన్నారు. హనుమాన్ ప్రాజెక్టు ద్వారా మానవ – వన్యప్రాణి సంఘర్షణను తగ్గించడమే లక్ష్యమని చెప్పారు. వన్యప్రాణుల వల్ల పంట నష్టం, ప్రాణ నష్టం జరగకుండా ఈ ప్రాజెక్టు సహాయపడుతుందని తెలిపారు. ఏదైనా ఘటన జరిగిన వెంటనే స్పందించి సహాయ చర్యలు చేపట్టడం, పరిహారం అందించడం హనుమాన్ ఫౌండేషన్ బాధ్యత అని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ ప్రాజెక్టులో 100 వాహనాలను అటవీ శాఖకు అందించామని పవన్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 19 అత్యవసర సహాయ బృందాలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఏడు చోట్ల అత్యవసర చికిత్స, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వన్యప్రాణుల దాడుల్లో గాయపడిన, మరణించిన వారికి 4 కోట్ల రూపాయల పరిహారం చెల్లించామన్నారు. మార్కెట్ విలువ ఆధారంగా పంట నష్ట పరిహారం ఇస్తున్నామని వెల్లడించారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు తెచ్చి అడవి ఏనుగులను కట్టడి చేశామని ఉపముఖ్యమంత్రి చెప్పారు. వన్యప్రాణి సంరక్షణను బాధ్యతగా చేపట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ భూమిపై మనుషులతో పాటు జంతువులకూ స్థానం ఉందని ఆయన అన్నారు. హనుమాన్ ప్రాజెక్టును పకడ్బందీగా రూపొందించిన అటవీ శాఖ అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ ప్రాజెక్టులో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం కూడా తీసుకుంటామని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ఏర్పాటు చేసిన వన్యప్రాణుల సంరక్షణ ప్రదర్శనను పవన్ తిలకించారు. అటవీ వన్యప్రాణి సంరక్షణలో పాలుపంచుకున్న అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. హనుమాన్ ప్రాజెక్టు ద్వారా అటవీ శాఖకు రెస్క్యూ వాహనాలు, అంబులెన్సులను డిప్యూటీ సీఎం పవన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర, సాంకేతికశాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, పిసిసిఎఫ్ డా. పివి చలపతిరావు, ప్రభుత్వ సలహాదారు పి. మల్లికార్జునరావు, గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, పలువురు అదనపు పిసిసిఎఫ్ లు, సిసిఎఫ్ లు, సిఎఫ్ లు, డిఎఫ్ఓలు, రేంజ్ అధికారులు, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వై.ఈ.ఎస్.నూతన సం. క్యాలెండర్ ఆవిష్కరించిన టి.డి.పి.చీఫ్ పల్లా




**విజయవాడ,మార్చి 3 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ యాదవ ఎంప్లాయిస్ సొసైటీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ వై.ఈ.ఎస్. నూతన సంవత్సర క్యాలెండర్‌ను టిడిపి రాష్ట్ర అధ్యక్షులు ఉ గౌరవ శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, సమాజ సమగ్ర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో, అంకితభావంతో కృషి చేసి యాదవ ఉద్యోగుల ఉన్నతికి కట్టుబడి పనిచేయాలని ఆకాంక్షించారు. అమరావతిలో ఆంధ్రప్రదేశ్ యాదవ ఎంప్లాయిస్ సొసైటీ భవన నిర్మాణం కోసం 30 సెంట్లు భూమి కేటాయించాలంటూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి. వై.ఈ.ఎస్. ఫౌండర్ ఉరాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు దామిన బోయిన వెంకటేశ్వర్లు యాదవ్, కావేటి రమేష్ యాదవ్, సెక్రటేరియట్ ఎంప్లాయిస్ పెద్దలు డాక్టర్ బత్తుల అప్పారావు, రాఘవరావు, వివిధ శాఖల ఉద్యోగులు షణ్ముఖ రావు,భాస్కర్, రజనీకాంత్, లక్ష్మణ కుమారు రమేష్ రామకృష్ణ, ఈశ్వర్ మరియు స్టేట్ వై.ఎస్.ఏం.టీం సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డుపై బైఠాయించిన అంగన్వాడీలు



**నందిగామ,మార్చి 3 (వార్తాప్రభ) :** కనీస వేతనం పెంచమని అడిగినందుకు చేసిన అక్రమ అరెస్ట్ లను ఖండించాలంటూ, నశించాలి రాష్ట్ర ప్రభుత్వ మొండివైఖరి నశించాలి అంటూ నినాదాలు చేస్తూ నియోజకవర్గ అంగన్వాడి వర్కర్లు మంగళవారం ధర్నా చేపట్టారు. సోమవారం విజయవాడలో శాంతి యుతంగా ధర్నా చేస్తున్న అంగన్వాడి వర్కర్లను అక్రమంగా అరెస్టు చేసిన దానికి నిరసనగా అంగన్వాడీ వర్కర్స్ శాంతియుతంగా ర్యాలీ చేస్తూ రాస్తారోకో చేశారు. ఈ ధర్నా లో నియోజకవర్గం లోని నాలుగు మండలాల ఎపి అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ (సి.ఐ.టి.యు) పాల్గొన్నారు. స్థానిక గాంధీ సెంటర్ నుండి రైతుపేట లక్ష్మీ ప్రసన్న థియేటర్ వరకు ర్యాలీ గా వచ్చి రోడ్డు పై బైటాయించి తమ నిరసనను తెలియజేసిన అంగన్వాడీ వర్కర్స్. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోటా కళ్యాణ్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె గోపాల్, జి. గోపి నాయక్, సయ్యద్ ఖాసీం, అంగన్వాడి వర్కర్స్ ప్రాజెక్టు కార్యదర్శి సరళ, వెంకట్రావమ్మ,సుజాత, వేణు, పుల్లమ్మ, మహాలక్ష్మి, పిచ్చిమ్మ, అపర్ణ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.అండ్.బీ శాఖ రహదారుల మరమ్మత్తులకు సాస్కి నిధులు



**కోడూరు, మార్చి 3 (వార్తాప్రభ) :** కోడూరు మండలంలో ఆర్.అండ్.బీ రహదారుల అభివృద్ధి మరమ్మత్తులకు రూ.60 లక్షల సాస్కి నిధులు మంజూరు అయినట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. విశ్వనాథపల్లి రోడ్డు మరమ్మత్తులకు రూ.30లక్షలు సాలెంపాలెం రోడ్డు మరమ్మత్తులకు రూ.30లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. ఆర్.అండ్.బీ రోడ్ల మరమ్మత్తులకు సాస్కి నిధులు మంజూరు చేసిన ఆర్.అండ్.బీ శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# గుర్తు తెలియని వ్యక్తి చెరువులో పడి మృతి

## - రూరల్ ఎస్ఐ చంటిబాబు



**గుడివాడ,మార్చి 3 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోటూరు గ్రామ పంచాయతీ పెద్ద చెరువులో సుమారు 40 సంవత్సరాల వయస్సు గల మానసిక స్థితి సరిగా లేని వ్యక్తి నీటిలో మునిగి మృతి చెందినట్లు తాలుకా ఎస్ఐ చంటిబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన వ్యక్తి గత రెండు రోజులుగా మతిస్థిమితం లేక మోటూరు గ్రామంలో తిరుగుతున్నట్లు తెలిపారు. తెల్లవారుజాము సుమారు 6 గంటల సమయంలో స్థానిక పెద్ద చెరువులో ఈత కొడుతున్నట్లు గ్రామస్థులు గమనించి బయటకు రావాలని పలుమార్లు పిలిచినప్పటికీ వినకుండా చెరువు మధ్య భాగానికి ఈత కొడుతూ వెళ్లి తూడులో చిక్కుకుని మృతి చెందినట్లు స్థానికులు సమాచారం. మృతుని పూర్తి వివరాలు తెలిసిన వారు రూరల్ పోలీసు స్టేషన్‌లో సంప్రందిచలన్నారు.

# ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలి -మల్లవరపు బాలాలత

## శ్రీ శ్రీ హైస్కూల్ ని సందర్శించిన సివిల్ ర్యాంకర్ అండ్ మెంట్రో బాలాలత




**మైలవరం,మార్చి 3 (వార్తాప్రభ) :** ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలని సివిల్ ర్యాంకర్ అండ్ మెంట్రో బాలాలత పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు గ్రామంలోని శ్రీశ్రీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ను బాలాలత మంగళవారం సందర్శించారు. భారత దేశాన్ని "ధనిక్ భారత్ "గా మార్చే లక్ష్యం వైపు అడుగులు వేస్తూ ఎంతో మంది యువతను ఐఏఎస్ అండ్ ఐ పి ఎస్ లు గా తీర్చిదిద్దితూ, గొప్ప సంకల్పం తో తనదైన వాగ్దాటితో ఆకట్టుకునే మల్లవరపు బాలాలత శ్రీశ్రీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులకు తమ అమూల్యమైన సందేశాన్ని అందించారు. విద్యార్థులు మరియు యాజమాన్యం తనను ఆహ్వానించిన విధానం మన సంస్కృతి కి నిదర్శనం అని ఆమె కొనియాడుతూ గొప్ప గొప్ప లక్ష్యాలను ఏర్పరుచుకుని, వాటిని సాధించి, తల్లిదండ్రులు మరియు దేశం గర్వపడేలా చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాల డైరెక్టర్ కొల్లు కిరణ్ కుమార్ మాట్లాడుతూ మనోధైర్యం ముందు శారీరక వైకల్యం ఓడిందని, మనిషి మేధస్సును మించిన మనోనేత్రం మరొకటి లేదని అందుకు నిదర్శనమే మల్లవరపు బాలాలత అని కొనియాడారు. కరస్పాండెన్ట్ రమ్య, తెలుగు పండితులు ఆంధ్రరత్న బిరుదాంకితులు డా. పెద్దగమల్ల నాగరాజు మాట్లాడుతూ గొప్ప వ్యక్తు లు ఎక్కడో పుట్టరని మనలోనే వారు ఏర్పరుచు కునే లక్ష్యాలు–విలువలు వారిని గొప్పవారిగా మారుస్తాయని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని మనం ముందుకు వెళ్లాలని విద్యార్థు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, సుంకి రెడ్డి, వెంకట్రావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేటి నుంచి చిన్న తిరునాళ్ళ మహోత్సవాలు









**పెనుగంచిప్రోలు, మార్చి 3 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి చిన్న తిరునాళ్ళ మహోత్సవాలు నేటి నుండి ప్రారంభం అవుతాయని డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయ ఈ ఓ. బి. మహేశ్వర రెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు తెలిపారు, ఈ సందర్బంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ బుధవారం నుంచి మొదలై చిన్న తిరునాళ్ళ ఉత్సవాలు ఆదివారం వరకూ కొనసాగుతాయని ఈ ఓ, చైర్మన్ లు తెలిపారు, వచ్చే భక్తుల కు అసౌ కర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. 4 వ తేదీ బుధవారం ఉదయం 6–19 నిముషాలకు అఖండ జ్యోతి స్థాపన తో ఉత్సవాలు ప్రారంభం అవుతాయని, 5 తేదీ గురువారం రాత్రి 7– గా2 నిముషాల కు అమ్మ వారి రదోత్సవం, ( గ్రామోత్స వం ) 6 తేదీ శుక్రవారం రాత్రి 10– గా2 నిముషాలకు దివ్య ప్రభోత్సవం ( ప్రభ ఆలయం చుట్టూ తిరుగును ) 7 వ తేది శనివారం రాత్రి 7– 32 నిముషాలకు కొల్లా వారి పుట్టింటి పసుపు కుంకుమ బండ్లు అమ్మ వారి పుట్టిన ఊరు అనిగండ్లపాడు నుండి పెనుగంచిప్రోలు లో అమ్మ వారి ఆలయం కు వచ్చును, 8 వ తేదీ ఆదివారం ఉదయం 5–30 నిముషాల నుండి భక్తుల బోనాలు సమర్పణ తో శ్రీ తిరుపతమ్మ చిన్న తిరునాళ్ళ ముగుస్తుంది.. అన్ని ఈ ఓ చైర్మన్ న్లు తెలిపారు..తిరునాళ్ళ సందర్బంగా పలు రకాల దుకాణాలు, ఎగ్జ్ బిషన్లు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు, విద్యుత్ దీపాలతో ఆలయాని అత్యంత శోభయాణంగా అలంకరించి నట్లు తెలిపారు, వచ్చిన భక్తుల కు మున్నేటి లో జల్లు స్నానాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు, వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ఐదు రోజులు ఉత్సవాలు సక్రమంగా జరిగేలా తగ్గు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు, అన్ని ప్రభుత్వ శాఖలు సక్రమంగా వి ధులు నిర్వహించినున్నట్లు తెలిపారు...

# డోకిపర్రు మహాక్షేత్రంలో కనుల పండువగా పుష్పయాగం...




**గుడ్లవల్లేరు,మార్చి 3 (వార్తాప్రభ) :** మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలోని స్వామి వారికి సోమవారం రాత్రి పుష్పయాగం కనుల పండువగా జరిగింది. ఆలయ వ్యవస్థాపకులు పురిటిపాటి వేంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల పర్యవేక్షణలో జరిగిన ఈ పుష్పయాగంలో నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులతో మహిళా భక్తులు డోకిపర్రుతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి జరిగిన పుష్పయాగంలో వెయ్యి కిలోలకు పైగా వివిధ రకాల పుష్పాలు వినియోగించారు. మహాక్షేత్రంలో ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాల సందర్భంగా అలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారు సేద తీరేలా, ప్రతి రోజు పూజలు జరిగే సమయంలో ఎవరి వల్ల నైనా... ఏవైనా చిన్న చిన్న దోషాలు జరిగిన పక్షంలో వాటి నివారణకు శ్రీ పుష్పయాగాన్ని ఏటా ఫాల్గుణ పౌర్ణమి రోజున డోకిపర్రు మహాక్షేత్రంలో నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది. ఈ పుష్పయాగంలో పాల్గొన్న మహిళలకు సౌభాగ్యం ప్రాప్తించటంతో పాటు లక్ష్మీ కటాక్షం కలుగుతుందని ఆలయ ప్రధాన పూజారి పరాంకుశం శ్రీధర్ స్వామి వివరించారు. పుష్పయాగాన్ని వీక్షించిన, భాగస్వాములైన వారి కుటుంబాలు ధన, ధాన్యాలతో వర్ధిల్లుతాయని తెలిపారు. మల్లెలు, కనకాంబరాలు, చామంతులు, గులాబీల వంటి వివిధ రకాల పుష్పాలను శ్రీ పుష్పయాగంలో భాగంగా అమ్మవారికి సమర్పించారు. తొలుత 108 కలశాలతో మహాక్షేత్రంలో అభిషేకం నిర్వహించారు. పుష్పయాగం ఆరంభానికి ముందు దేవతామూర్తులతో పాటు యాగంలో వినియోగించే పూలను తిరుమాడ వీధుల్లో గ్రామంలో ఊరేగించారు. యాగంలో భాగంగా సుదర్శన హటరీమం, పూర్ణాహుతిని వేదపండితులు నిర్వహించారు.

# ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే ఆటోమేటిక్ ఫైన్



**కాకినాడ,మార్చి 3 (వార్తాప్రభ) :** కాకినాడలో ట్రాఫిక్ సిగ్నల్స్ జంక్షన్ నందు వాహనదారులకు అవగాహన కల్పించారు. కాకినాడ పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ద్వారా, ట్రాఫిక్ నియమ, నిబంధనలను ఉల్లంగించిన వాహనదారులకి ఆటోమేటిక్ ఫైన్ జనరేషన్ సిస్టమ్ ద్వారా, ఈ ఛలాన్ ఫైన్స్ వేయుబడతాయని,సదరు ఫైన్స్ వేసిన వివరాలను వాహనదారులకి సెల్ ఫోన్ నకు టెక్స్ట్ మెసేజ్ రూపంలో వస్తాయని కావున కచ్చితంగా ఈ క్రింది ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని వాహనదారులు అవగాహన కల్పించడం జరిగింది. మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్/ ధరించాలని,రెడ్ సిగ్నల్ పడినప్పుడు వాహనదారులు తప్పనిసరిగా స్టాఫ్ లైన్ వెనుక ఆపవలెనని,ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని,రాష్ అండ్ నెగ్లిజెన్స్ గా డ్రైవ్ చేయరాదని, మాడిఫైడ్ సైలెన్సర్లు వాడరాదని,సెల్ ఫోన్లో మాట్లాడుతు డ్రైవింగ్ చేయొద్దని, ట్రాఫిక్ రూల్స్ తప్పని సరిగా అందరు పాటించాలని మోటార్ వాహనాలు కలిగిన ప్రతి ఒక్కరూ గవర్నమెంట్ వారు జారీ చేసిన నంబర్ ప్లేట్లను మాత్రమే వాడాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు ట్రాఫిక్–1 ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్,ట్రాఫిక్ రిజర్వ్ ఎస్సై సత్యనారాయణ, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే అత్యధికం.. నేడు రికార్డుస్థాయిలో విద్యుత్ వినియోగం

**తెలంగాణ,మార్చి 3 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే మంగళవారం అత్యధిక విద్యుత్ వినియోగం నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు 18,139 మెగావాట్ల విద్యుత్ వినియోగించినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. వేసవి కాలం సమీపించిన నేపథ్యంలో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గరిష్ఠస్థాయికి చేరుకుంది. విద్యుత్ అధికారులతో మల్లు భట్టివిక్రమార్క భేటీ అయ్యారు. సమర్థంగా విద్యుత్ పంపిణీ చేస్తున్న సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భవిష్యత్ విద్యుత్ అవసరాలకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం, చెన్నూరు
### టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2026 తేది : 3-03-2026

కృష్ణాజిల్లా, పెదన మండలం, చెన్నూరు గ్రామ పంచాయతీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్దతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది.18.03.2026 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య నిర్వహణ సిబ్బంది స్వీపర్లు-2 మంది | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | ట్యాంకు ఆపరేటర్ పనిచేయుటకు ఇద్దరు వ్యక్తీ సేవలు (2) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 3) | ప్లంబర్ పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 4) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి వేతనములు చెల్లింపులు జరుపబడును.

సం/- వేముల చంటి, సర్పంచ్, చెన్నూరు గ్రామ పంచాయితీ
సం/- ఎమ్ డి ఫరాతుల్లా, కార్యదర్శి, చెన్నూరు గ్రామ పంచాయితీ

## గ్రామ పంచాయతీ కార్యాలయం, చేవెంద్ర
### టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2026 తేది : 3-03-2026

కృష్ణాజిల్లా, పెదన మండలం, చేవెంద్ర గ్రామ పంచాయతీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్దతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది.18.03.2026 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | స్వీపర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 3) | ట్యాంకు ఆపరేటర్ నిర్వహణ కోసం ఒక వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

పంచాయితీ కార్యదర్శి గారి నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- ఉచ్చుల భాస్కరరావు, సర్పంచ్, చేవెంద్ర గ్రామ పంచాయితీ
సం/- ఎమ్ డి ఫరాతుల్లా, కార్యదర్శి, చేవెంద్ర గ్రామ పంచాయితీ

## గ్రామ పంచాయతీ కార్యాలయం, ఉరివి
### టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.16/2026 తేది : 03-03-2026

కృష్ణాజిల్లా, పెదన మండలం, ఉరివి గ్రామ పంచాయతీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027వ తేది వరకు) కాంట్రాక్టు పద్దతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.25.03.2026 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | ట్యాంకు ఆపరేటర్ నిర్వహణ కోసం ఒక వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 3) | పారిశుధ్యం నిర్వహణ కోసం ఒక వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

పంచాయితీ కార్యదర్శి గారి నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- పంచకర్ల సురేష్ బాబు, సర్పంచ్, ఉరివి గ్రామ పంచాయితీ
శ్రీమతి అన్నం రోహిణి వెంకట నాగ శిరీష, కార్యదర్శి, ఉరివి గ్రామ పంచాయితీ

## గ్రామ పంచాయితీ కార్యాలయం,లంకలకలవగుంట
### టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.నిల్/2026 తేది.03.03.2026.

కృష్ణాజిల్లా, పెదన మండలం, లంకలకలవగుంట గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2025-26 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్దతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.14.03.2026 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంక్ ఆపరేటర్‌గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తీ సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- శ్రీమతి ఖండవల్లి వెంకటలక్ష్మి, సర్పంచ్, లంకలకలవగుంట గ్రామ పంచాయితీ
శ్రీమతి అన్నం రోహిణి వెంకట నాగ శిరీష, కార్యదర్శి, లంకలకలవగుంట గ్రామ పంచాయితీ

# మంత్రి సుభాష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన 76 మంది వైసీపీ కార్యకర్తలు

- పార్టీ కండువా వేసి ఆహ్వానించిన మంత్రి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం
- కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనపై విశ్వాసంతో పార్టీలో చేరామని వెల్లడి



**రామచంద్రపురం,మార్చి 3 (వార్తాప్రభ) :** రామచంద్రపురం లయన్స్ క్లబ్ కళ్యాణమండపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 76 మంది వైసీపీ కార్యకర్తలు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక రెండో వార్డు స్టీల్ వెల్ పేటకు చెందిన దోమలపాటి విజయలక్ష్మి రాజశేఖర్, దొమ్మలపాటి లాలి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారందరికీ మంత్రి సుభాష్‌తో పాటు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం తెలుగుదేశం పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ ప్రజా సంక్షేమ పాలన, మంత్రి సుభాష్ చేపడుతున్న నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక సేవల పట్ల ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రజల కోసం పారదర్శకంగా పనిచేస్తున్న నాయకత్వాన్ని బలపర్చడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పార్టీ నాయకులతో మమేకమై, సమన్వయం చేసుకొని తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం,ఎ ఎం సి చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, కవల నానాజీ, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దంగేటి గౌరీ శంకర్, నియోజవర్గ రైతు అధ్యక్షులు బలుసు శివప్రసాద్, పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## అసిసి ఆధ్వర్యంలో కంచడం లో ఉచిత వైద్య శిబిరం



**పెడన,మార్చి 3 (వార్తాప్రభ) :** ప్రేమాంజలి సోషల్ సర్వీస్ సెంటర్ పెడన బ్రాంచ్ అసీసి హాస్పిటల్ సహకారంతో కంచడం గ్రామంలో ఘనంగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించింది. గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరం ఏర్పాటు చేయబడింది. శిబిరంలో సమగ్ర సాధారణ ఆరోగ్య తనిఖీలు రక్తపోటు షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచిత వైద్య సంప్రదింపులు, ప్రాథమిక చికిత్సలు అందించబడ్డాయి. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామంలోని పేదలు అసహాయులకు గొప్ప ఆశీస్సుగా నిలిచింది. డాక్టర్ శ్రీ వాణి సోదరి శ్రీ చైతన్య సోదరి నేతృత్వంలో అసీసి హాస్పిటల్‌కు చెందిన అంకితభావంతో కూడిన వైద్య సిబ్బంది శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. వారి సేవాభావం కృషికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కంచడం గ్రామ పంచాయతీ ఉపాధ్యక్షుడు నాగాంజనేయ శిబిరంలో పాల్గొని ప్రేమాంజలి సోషల్ సర్వీస్ సెంటర్ సిబ్బందికి మద్దతు తెలిపారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై సేవలను వినియోగించుకున్నారు. ముఖ్యంగా పిల్లలు యువకులు వృద్ధులు ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ శిబిరం ద్వారా వందలాది మంది తమ ఆరోగ్య సమస్యలను గుర్తించి సరైన చికిత్స పొందగలిగారు. సమయానుకూలంగా అందిన ఈ వైద్య సహాయం పట్ల గ్రామస్తులు ప్రేమాంజలి సోషల్ సర్వీస్ సెంటర్ మరియు అసీసి హాస్పిటల్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సచేతనత పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తూ సమాజ సేవలో మైలురాయిగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఆలయాల మూసివేత..



**అవనిగడ్డ,మార్చి 3 (వార్తాప్రభ) :** కేతుగ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని ఆలయాలు మూసివేశారు. ఉదయమే స్వామి, అమ్మవార్లకు పూజాకార్యక్రమాలు నిర్వహించి మహా నివేదన చేసి ఆలయాలను మూసివేశారు.చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల పరిధిలోని మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం ,పెదకళ్ళేపల్లిలో వేంచేసియున్న శ్రీ దుర్గా నాగేశ్వర స్వామి వారి ఆలయం , శ్రీకాకుళంలో కొలువుదీరిన శ్రీ కాకుళేశ్వర స్వామి వారి ఆలయం , యార్లగడ్డ లోని శ్రీ రుక్మిణీ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాలతో పాటు అన్ని ఆలయాలు మూసివేశారు.సంప్రోక్షణ అనంతరం బుధవారం నుంచి ఆలయాల్లో భక్తులను యథావిధిగా అనుమతిస్తారు.

## టీడీపీ నేత రాజేష్ కు కనపర్తి పరామర్శ



**కోడూరు,మార్చి 3 (వార్తాప్రభ) :** కోడూరు మండల ఐ టీడీపీ కన్వీనర్, మాజీ తెలుగు యువత అధ్యక్షులు వేములపల్లి రాజేష్ మాతృమూర్తి మాధురి(68) ఇటీవల మృతి చెందారు. మంగళవారం టీడీపీ అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు రాజేష్ స్వగృహం వద్ద మాధురి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, టౌన్ పార్టీ అధ్యక్షులు పూత బోయిన శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షులు బొలిశెట్టి విఠల రావు, నీటి సంఘ అధ్యక్షులు అప్పికట్ల రవీంద్ర,పిల్లి మల్లికార్జున రావు, కాగిత ప్రసాద్ , బండే రాఘవ,వేములపల్లి శ్రీ కృష్ణ పాల్గొన్నారు.

## బంటుమిల్లిలో అంగన్వాడీ కార్యకర్తల ధర్నా...



**కృత్తివెన్ను,మార్చి 3 (వార్తాప్రభ) :** రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు అంగనవాడి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ధర్నా చౌక్ లో ధర్నా చేస్తున్న అంగన్వాడీలు తెల్లవారు జామున నాలుగు గంటల సమయంలో పోలీసులు అక్రమంగా అరెస్టులు చేసి రాష్ట్రంలో వివిధ జిల్లాలకి వాళ్లని తీసుకెళ్లడం జరిగింది ఈ అక్రమంగా అరెస్టులు నిరసనగా మంగళవారం అన్ని ప్రాజెక్టులు మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేయాలని పిలువడం జరిగింది ఆ పిలుపులో భాగంగా బంటుమిల్లి ప్రాజెక్టు సంబంధించి బంటుమిల్లి సచివాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొని అరెస్టు చేసిన తమ నాయకులను విడుదల చేయాలని కోరుతూ నినాదాలు చేశారు ఈ నిరసన కార్యక్రమం నాలుగు గంటల వరకు జరిగింది నాలుగు గంటలకు బంటుమిల్లి సచివాలయం దగ్గర నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ప్రదర్శనగా వెళ్లి మహాత్మా గాంధీకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆనాడు మహాత్మా గాంధీ స్త్రీ ఎప్పుడైతే అర్ధరాత్రి ఒంటరిగా తిరిగేస్తదో ఆ రోజే మన దేశానికి స్వతంత్రం వచ్చినట్టుగా ఆయన చెప్పారు అలాంటి స్త్రీకి గొప్ప స్థానాన్ని ఇచ్చిన దేశం మన భారతదేశం అలాంటి దేశంలో ఉన్న మనం ఇప్పుడు ఈ కూటమి ప్రభుత్వం మహిళలని చూడకుండా తెల్లవారుజామున కాలకృత్యాలు కూడా తీర్చుకో కుండా అత్యంత పాచికేకంగా అంగన్వాడీ టీచర్లను ఆయాలను బలవంతంగా ఈడ్చుకుని వ్యాన్ లో పడేసి అరెస్టులు చేయడం మరి దుర్మార్గమని సిఐటియు ఖండిస్తున్నామని అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని అండ్ డిమాండ్ చేశారు సిఐటియు జిల్లా కోశాధికారి పరుచూరి ధనశ్రీ మాట్లాడుతూ శాంతియుతంగా చేస్తున్న అంగన్వాడి నాయకత్వ అరెస్ట్ చేయడం దుర్మార్గమని అధికారంలో రాకముందు కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే అంగన్వాడి సమస్యలు పరిష్కారి చేస్తామని మాట ఇచ్చి మాట తప్పిందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ప్రధానంగా వారికి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు ఈ ధర్నాకి రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు మండల కార్యదర్శి ఎల్ అజయ్ ఘోష్ పాల్గొని సంఘీభావం తెలియజేశారు ఈ కార్యక్రమంలో బంటుమిల్లి ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు గోపి లక్ష్మి కృష్ణవేణి సెక్టార్ లీడర్లు జోష్ మేరీ శ్రీదేవి, కమల కుమారి అజయ్ కుమారి మహాలక్ష్మి,అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు...

## నాటు సారా స్థావరాలపై కృత్తివెన్ను పోలీసుల మెరుపు దాడి...

**కృత్తివెన్ను,మార్చి 3 (వార్తాప్రభ) :** మడ అడవులలో నాటుసారా స్థావరంపై మంగళవారం మెరుపు దాడి నిర్వహించి నాటు సారా పట్టుకుని భారీగా బెల్లపు ఊటను ధ్వంసం చేసిన కృత్తివెన్ను పోలీసులు 1000 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం 40 లీటర్ల నాటుసారా సారా తయారీ సామాగ్రి స్వాధీనం. కృష్ణా జిల్లా ఎస్పీ విద్య సాగర్ నాయుడు ఆదేశాల మేరకు బందరు ఐ/సి డిఎస్పి ధర్మేంద్ర పర్యవేక్షణలో పెడన ఇన్స్పెక్టర్ కే. నాగేంద్ర ప్రసాద్ ఆద్వర్యంలో నాటు సారా తయారీ దారులు పట్ల కఠినంగా వ్యవహరిస్తూ తయారీ స్థావరాలపై ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తూ ఎక్కడి అక్కడ ధ్వంసం చేస్తూ కేసులు నమోదు చేస్తున్నా కృత్తివెన్ను ఎస్ఐ పైడిబాబు . కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ పరిధిలోని నిడమర్రు గ్రామ శివారు మడ అడవుల మద్యలో రహస్యంగా ఏర్పాటు చేసిన నిషేధిత నాటుసారా తయారీ స్థావరంపై కృత్తివెన్ను ఎస్ఐ ఏ. పైడిబాబు , వారి సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా తయారు చేస్తున్న బొర్రా వీరాంజనేయులు బొల్లా నాగరాజు మడ అడవులలో తప్పించుకుని పరార్ అవడం తో సదరు నాటుసారా తయారీ స్థావరంను మద్యవర్తుల సమక్షంలో పరిశీలించగా సుమారు 1000 లీటర్ల బెల్లపు ఊట, 40 లీటర్ల నాటుసారా, నాటుసారా తయారీకి ఉపయోగించే పాత్రలను ప్లాస్టిక్ డ్రమ్ములను ఉ ఇతర పరికరాలు కలవు బెల్లపు ఊట ధ్వంసం చేసి సారా 40 లీటర్లు సారా తయారీ పరికరములు డ్రమ్ములు స్వాదిన పరచుకుని కేసు నమోదు చేసారు. నాటుసారా తయారుచేసేవారు ఎంతటి వారు అయిన వారిని ఉపేక్షించేదిలేదు అని హెచ్చరించారు





నాటుసారా తయారీ అమ్మకం గురుంచి సమాచారం ఇచ్చిన వారి వివరములు గోప్యంగా ఉంచబడును అని ఈ సందర్భంగా కృత్తివెన్ను ఎస్ఐ పైడిబాబు తెలియజేసారు.

## మహిళల రక్షణ కోసం ప్రత్యేక రక్తదాన శిభిరం - 2టౌన్ సిఐ హనీష్




**గుడివాడ,మార్చి 3 (వార్తాప్రభ) :** ఈ నెల 8వ తేదిన జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, కృష్ణాజిల్లా ఎస్పీ విధ్యసాగర్ నాయుడు ఆదేశాల మేరకు, గుడివాడ ఇంచార్జ్ డీఎస్పీ చలసాని శ్రీనివాసరావు సూచనల ప్రకారం, గుడివాడ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ హనీష్ పర్యవేక్షణలో మహిళా పోలీస్ సిబ్బందికి మంగళవారం ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోలీస్ మహిళా సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్య పరీక్షలు నిర్వహించి, బ్లడ్ డొనేషన్ క్యాంపును నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా సిబ్బందిలో ఆరోగ్య అవగాహన పెంపొందించడంతో పాటు, వారి శ్రేయస్సు పట్ల పోలీస్‌శాఖ తీసుకున్న జాగ్రత్తలను తెలియజేయడం జరిగిందన్నారు.

## మాదక ద్రవ్యాల వతిరేకం ఉద్యమంలో భాగస్వాములు కండి

– వైబ్రంట్స్ ఆప్ కలాం అర్గనేషన్ సభ్యులు గోపాల్

**గుడివాడ,మార్చి 3 (వార్తాప్రభ) :** మాదక ద్రవాలకు వ్యతిరేకంగా ఈ నెల 12వ తేదిన వైబ్రంట్స్ ఆఫ్ కలాం అర్గనేషన్ కమిటి అధ్వర్యలో నిర్వహించే 100 మీటర్ల జాతీయ పతాకంతో జరిగే ర్యాలీకి మద్దతు ఇవ్వాలని కోఆర్డనేటర్ జి.గోపాలకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతరత్న డా॥ ఎపిజె అబ్బుద్ కలాం స్పూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మార్గదర్శకత్వంలో దేశ యువత భవిష్యత్‌కి ప్రతిభందకంగా మారిన మాదక ద్రవ్యాల పట్ల చైత్యనం కల్గించాలని వైబ్రంట్స్ ఆఫ్ కలాం ఆర్గనేషన్ అధ్వర్యలో ఈ నెల 12న విజయవాడలో దండిమార్చి 2.0 కర్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి యువత, విద్యార్థులు, ఉద్యగస్తులు, రాజకీయనాయకులు, స్వచ్చంద సంస్థలు పాల్గొని విజయవంతం చేయాలని గోపాల్ తన ప్రకటనలో కోరారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**కాకినాడ,మార్చి 3 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వ, ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయం తో ఎంఎస్ఎంఈ కార్యక్రమంలో భాగంగా కాకినాడ నాగమల్లి తోట జంక్షన్ ప్రమీల అపార్ట్మెంట్ ఎస్1లో ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణ,బిజినెస్ డెవలప్మెంట్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని దీనికి సంబంధించి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులై 18నుండి 40 ఏళ్ళ లోపు యువతి యువకులు అర్హులని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 7997712888, 7997713888, 7997714888, 7997715888 ఫోను నంబరు లలో సంప్రదించాలని సూచించారు.

## అద్దంకి నాంచారమ్మ తల్లి సేవలో మండలి వెంకట్రామ్



**కోడూరు,మార్చి 3 (వార్తాప్రభ) :** దివిసీమలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా భాసిల్లుతున్న కోడూరు మండలం విశ్వనాథపల్లిలోని శ్రీ అద్దంకి నాంచారమ్మ తల్లి అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం ఘనంగా జరుగుతోంది. మంగళవారం అమ్మవారి ప్రధాన జాతర మహోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. ఆయనకు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ తోట సూర్య వెంకట నరసింహారావు, దేవస్థానం ఈఓ టీవీవీ మోహనరావు, ధర్మకర్తలు తోట సోమశేఖర్ ఘనంగా సత్కరించారు. ఆలయ పూజారి అమ్మవారి ఆశీస్సులు అందించారు. అనంతరం ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మజ్జిగ పంపిణీ శిబిరాన్ని మండలి వెంకట్రామ్ ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రే గంగయ్య, పిట్టల్లంక సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఐటీ కో-ఆర్డినేటర్ కొండవీటి శివరాం, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188